

18 వ వసంతంలోకి


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





శనివారం 9 నవంబర్ 2024 పేజీలు 14


# దిశపై సుదీర్ఘ చర్చ

## దిశ అభివృద్ధి కో-ఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ప్రత్యేక సమావేశం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: బేగంపేట్‌లోని టూరి జం ప్లాజాలో శుక్రవారం దిశ కమిటీ చైర్మన్ హోదాలో కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి ఆధ్వర్య ంలో దిశ అభివృ ద్ధి కో-ఆర్డినేషన అండ్ మానిట రింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సుధీర్ఘంగా పలు అంశాలపై ప్రత్యే కంగా చర్చించారు. ఈ సమా వేశం లంలో ఏం .పి. ఈటెల రాజేందర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితోపాటు వివిధ శాఖల అధికా రులు,దిశ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చదువులోనే కాదు...

# క్రీడల్లోనూ సత్తా చాటుతున్న యువత



ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : అటు చదువులోను ఇటు క్రీడల్లోనూ యువత తమ సత్తా చాటుతున్నారని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు కేపీ వివేకానంద పేర్కొన్నారు. శుక్రవారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లిలోని ఇగ్నైట్ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కేలో ఇగ్నైట్ స్పోర్ట్స్ మీట్ ను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ నేటి యువత చదువులతో పాటు క్రీడల్లో సత్తా చాటుతో ప్రపంచంలో పోటీ పడాలని అన్నారు. గత ఐదేళ్ల క్రితం 150 మందితో ప్రారంభమైన ఇగ్నైట్ ఐఏఎస్ అకాడమీ నేడు 500 మంది విద్యార్థులతో మంచి విద్యను అందిస్తూ ఎందరో విద్యార్థులను ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా తీర్చిదిద్దడంలో విశేషంగా కృాషి చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ ఇగ్నైట్ ఐఏఎస్ అకాడమీకి వారికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, కౌన్సిలర్లు పూజారి వసంత లక్ష్మణ్, డప్పు కిరణ్, ఆప్షన్ సభ్యులు వెంకటేష్, ఇగ్నైట్ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ఎన్.ఎస్.రెడ్డి, సివిల్స్ డీన్ ఎన్. అనుష్ రెడ్డి, డైరెక్టర్ వి. పవన్ కుమార్, ప్రిన్సిపల్ ఎం. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం కార్పొరేషన్

# కార్యాలయం ప్రారంభం

**చైర్మన్ కల్వ సుజాతకు ఘన సత్కారం**

**ఆర్య వైశ్య సామాజిక వర్గాల్లో పోటెత్తిన ఆనందం**



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : ఆర్యవైశ్యసంఘం కార్పొరేషన్‌తొలి ఛైర్మెన్‌గా కల్వసుజాతను ప్రకటించడంతో ఆర్యవైశ్యసంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. శుక్రవారం అరణ్యభవన్‌లో కార్పొరేషన్ కార్యాలయం లాంఛనంగా ప్రారంభమైంది. ఆర్యవైశ్యసంఘాల నేతలు,సామాజిక వర్గానికి చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో అరణ్యభవన్‌కుతరలి వచ్చారు.అన్ని కులసంఘాల నేతలు, వివిధ పార్టీల నేతలు పాల్గొని కల్వసుజాతను అభినందించారు. సత్కరించారు. క ల్వసుజాత సెక్రటేరియట్ వద్ద నుండి భారీ ఊరేగింపుతో అరణ్యభవన్‌కు తనకార్యకర్తలతో తరలి వచ్చారు. మహిళలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో అభిమానులు తరలి వచ్చారు. తెలంగాణలో అన్ని జిల్లాల నుండి ఆర్యవైశ్యులు తరలి వచ్చారు. నల్గొండ, ఖమ్మం తదితర ప్రాంతాల నుండి నేతలు అభిమానంతో వచ్చి కల్వసుజాతను అభినందించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన సుజాత ఆర్యవైశ్యసంఘాల నేతలకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి తన పై పెట్టిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించడం జరుగుతుందని కల్వసుజాత ఆత్మవిశ్వాసాన్ని,హర్షాన్ని వ్యక్తం చేసారు. ఛైర్మెన్ భర్త ,ఆర్యవైశ్యసంఘాల నేత కల్వశంకర్,కాచం సుష్మ, కాచం సత్యనారాయణగుప్త, హనుమంతరావు గంధి,పురం వెంకటేశ్, గుంత రమణ,అశోక్‌గుప్త,శ్రవణ్‌కుమార్, ,ఆర్.శ్రీనివాస్, కే.శ్రీనివాసమూర్తి,రామనాథం, శ్రీనివాస్‌గుప్త మెదక్,బండారు సుజాతశేఖర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బన్సీలాల్ పేట్‌లో

# ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు




హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా సనత్ నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ కోట నీలిమ ఆదేశాల మేరకు మల్లం రమేష్, కైరం కొండ కొండల్, వి ఎస్, నారాయణ ముదిరాజ్, డి, శ్రీనివాస్ ముదిరాజ్, పాండు, ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 55వ జన్మదినం పురస్కరించుకొని ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. బన్సీ లాల్ పేట్ డివిజన్ బైబిల్ హౌస్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేయడం జరిగింది అదేవిధంగా మొదట దేవనర్ ఫౌండేషన్ బ్లైండ్ చిన్నారులకు ఉదయం 200 మంది పిల్లలకు టిఫిన్ బ్రేక్ ఫాస్ట్ పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం వేడుక కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు,సిపి శంకర్, ఎం జగదీష్, లక్ష్మణ్ సివి మధుర వీరన్, ఏ మహేష్, శ్యాముల్ సునీల్, శ్యామ్, హరి ముదిరాజ్ కె.వి శ్రీనివాస్ ముదిరాజ్ శ్రావణ్, కాంతారావు జన్మదిన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రిలో రోగుల సహాయకులకు అన్నదానం చేసిన డా.ఎస్.ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సి.ఎం. ఏ.రేవంత్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం రెడ్‌హిల్స్‌లోని ప్రభుత్వ ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రిలో అసద అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, టి.ఎన్.జి.ఓ.స్.యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్) ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కేక్ కట్‌చేసి,సుమారు వేయ్యి మంది రోగుల సహాయకులకు అన్నదానం వితరణ చేశారు. ఈ సందర్భంగా ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డిగారు చిరకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆయన ఆకాంక్షించారు. సి.ఏం. పేరిట అన్నదానం చేసి,పేదల కుడుపు ఒకపూట నింపినందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందని, తన ఆహ్వానాన్ని మన్నించి,ఈ కార్యక్రమానికి టి.ఎన్.జి.ఓ.కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్,ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రి సంచాలకులు శ్రీనివాసులు విచ్చేసినందుకు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జిఓ జిల్లా అధ్యక్షులు విక్రమ్‌కుమార్,సహా అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు కుర్రాడి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాలేద్ ,వైదిక్,ముఖీమ్,శ్రీధర్ ,యూనిట్ సభ్యులు శివకుమార్, చంద్రశేఖర్,ఏ.పి.ఆర్.ఓ. మహ్మద్ వహీద్, ముస్తఫా షరీఫ్, ఉస్మాన్ అలీ ఉస్మాని, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ హైదరాబాద్‌లోని ఆలయాలమీద దాడులకు సిఎం. ఏ.రేవంత్‌రెడ్డియే నైతిక బాధ్యత వహించాలి

### బండారి రాధిక



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గ్రేటర్ హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లోగల ఆలయాలమీద దాడులు చోటుచేసుకోవడం ఎంతో సిగ్గుచేటని,ఈ దాడులకు సి.ఎం. ఏ.రేవంత్‌రెడ్డియే పూర్తి నైతిక బాధ్యతను వహించాలని,పోలీసులుమాత్రం ఆలయాలమీద దాడులకు పాల్పడిన నిందితుల మానసిక స్థితి సరిగ్గా లేదంటూ దాగుడమూతలు ఆడుతున్నారని బి.జె.పి. గోల్కొండ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారి రాధిక విమర్శించారు. శుక్రవారం కార్వాన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బండారి రాధిక మాట్లాడుతూ హిందూవుల పవిత్ర దేవాలయాలమీద కోపంతో ముస్లీం మతానికి చెందినవారు దాడులు చేసేందుకు ఓ పథకాన్ని రచించినట్లు, వారు రచించిన పథకం ప్రకారమే,దేవాలయాలమీద దాడులు చోటుచేసుకుంటున్నాయని ఆమె ఆవేదనను వ్యక్తంచేశారు. దేవాలయాలమీద దాడులు జరుగుతున్న నిందితులను పట్టుకోవడంలో పోలీసులు సత్వరమే స్పందించడంలేదని,దీనివల్లనే, మతోన్మాదులు కావాలనే హిందూ దేవాలయాలమీద విధ్వంసాలకు పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు. పోలీసు ఉన్నతాధికారులు గ్రేటర్ హైదరాబాద్‌లోని అన్ని దేవాలయాలవద్ద సి.సి.కెమెరాలను ఏర్పాటుచేసి, వాటినిసంబంధిత పోలీస్ స్టేషన్‌కు అనుసంధానంచేసి,నిరంతరం సి.సి.కెమెరాలను పర్యవేక్షిస్తే,దేవాలయాలమీద దాడులకు పాల్పడే మతోన్మాదులు ఏవరో,వారి మానసిక ఆరోగ్య స్థితిగతులన్ని పూర్తిగా తెలుసుకోడానికి వీలు కలిగి,నిందితులను, వెంటనే పట్టుకోడానికి తగిన వీలుకలుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. పోలీసులుకూడా దేవాలయాల మీద దాడులు జరిగితే,ఈ దాడికి పాల్పడివారి మానసిక స్థితి బాగాలేదంటూ బుకాయించడం సరియైందికాదని, వాస్తవాలన్ని ప్రజలకు తెలుస్తా యని,ఏవరి మానసిక ఆరోగ్య పరిస్థితులు సరిగ్గా ఉన్నాయో,లేదో తెలుసని,ఇకనుంచి దేవాలయా లమీద దాడులకు పాల్పడిన నిందితులను సత్వరమే పట్టుకుని,వారిని ఏ దేవాలయాన్ని ధ్వంసం చేశారో, ఆదే దేవాలయంవద్దకు తీసుకువచ్చి,స్థానిక ఆలయ భక్తులముందే నిలబెట్టి,నిందితుడికి తగిన శిక్ష విధించేవిధంగా పోలీసులు తగిన చర్యలు చొరవ తీసుకోవాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జోజయ్య మృతదేహానికి నివాళులర్పించిన జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి, మేయర్ శాంతికోటేష్‌గౌడ్
## మృతుడి కుటుంబానికి పలువురు పరామర్శ

జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ చౌదరి తండ్రి జవహర్‌నగర్ మాజీ ఎంపీటీసీ జోజయ్య చౌదరి శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, పట్టణ మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్ తదితరులు జోజయ్య మృతదేహంపై పైల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. అసందర్భంగా జవహర్‌నగర్ అభివృద్ధికి చేసిన సేవలను గుర్తుచేశారు. వారి వెంట కార్పోరేటర్లు చింతల ప్రేమల శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు చిట్టి బాబు, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, గజ్వేల్ శంకర్, వీర భాస్కర్‌రావు, రఫిక్‌బాయ్, సన్నపూరి బాబా, గడ్డమీది విజయ్, సునిత తదితరులు ఉన్నారు.



### నేడు ఇబ్రహీంపట్నంలోని శాస్త్ర గార్డెన్‌లో నిర్వహించే
## మాల-మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంకు అన్ని ఏర్పాట్లు పూర్తి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఇబ్రహీంపట్నం పట్టణం సాగర్ రోడ్డులోని శాస్త్ర గార్డెన్‌లో శనివారం నిర్వహించే ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించే "మాల-మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం" కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సమ్మేళనం క న్వీనర్ లకుమల్ల మారయ్య, కో-కన్వీనర్ ఈగల రాములు,రిటైర్డు అధికారి టి. బాలచందర్,రిటైర్డు తహసిల్దార్ ఎస్.పి.ఆర్.మల్లేష్‌కుమార్,డి.వి.ఎం. రిటైర్డు రాములు,రిటైర్డు కిష్టయ్య,ఆంజనేయులు,ఆవుల మల్లేష్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహా అత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా ఏమ్మెల్యే వివేక్ వెంకటస్వామి,వర్ధన్నపేట ఏమ్మెల్యే కె.ఆర్.నాగరాజ్, ప్రముఖ కార్డియాలాజిస్ట్ డా. ఎం.ఎఫ్. గోపినాథ్,బుద్ధవనం ఒ.ఎస్.డి. మల్లేపల్లి లక్ష్మయ్య,మాజీ ఛాన్సలర్ డా. మల్లేష్ సంకసాలా,టీమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల రవీరందర్,సమతా సైనిక్ దళ్ జాతీయ కార్యదర్శి దిగంబర్ కాంబ్లీ,ప్రముఖ ప్రజా గాయకుడు శ్యామ్ వెంజర్ల రిటైర్డు ఈ.డి. డి. సర్వయ్య, తెలగాణ రాష్ట ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు మామిడి నారాయణ,యూనివర్సిటీ పి.జి. స్కాలర్ మందాల భాస్కర్‌లు తెలిపారు. మాట్లాడుతూ మాలలందరు ఒకేత్రాటిమీ దికివచ్చి,తమ ఐకమత్యంను చాటిచెప్పి,ఏస్సీ వర్గీకరణను నిరసిస్తూ తమ సత్తాను చాటిచెప్పేందుకు మహిళలు,పురుషులు,యువతి, యువకులు, ఉద్యోగులు భారీగా తరలివచ్చి, ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చేసేందుకు నడుంబిగించాలని వారు కోరారు. ఈ సమ్మేళనానికి సుమారు రెండువేల మంది మాలలు,మాల ఉద్యోగు లు తదితరులు తరలివస్తున్నారని,అందుకుతగ్గ పూర్తి ఏర్పాట్లు చేపట్టడం జరిగిం దని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలవారిగా ఆత్మీయ సమ్మేళనంను నిర్వహించిన అనంతరం నగరంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ,మాలల గర్జన సభను పెద్ద ఏత్తున నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## షాలిబండ పోలీస్ స్టేషన్ పరిధిలో కోఆర్డినేషన్ కమ్యూనిటీ మీటింగ్‌ను నిర్వహించిన డి.సి.పి. స్నేహ మెహ్రా




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సౌత్ జోన్ డి.సి.పి. స్నేహ మెహ్రా శుక్రవారం షాలిబండ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిస్టల్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేకంగా కోఆర్డినేషన్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో ప్రధానంగా నైబర్‌హుడ్స్,ఓటు ఏన్‌హాన్స్ కోఆపరేషన వితిన్ ద కమ్యూనిటీ ఫర్ ద సేఫ్ట్ అండ్ సెక్యూరిటీమీద ప్రత్యేకంగా చర్చించారు. ఈ సమావేశంలో జోన్ అదనపు డి.సి.పి. షేఖ్ జాంగీర్,ఏ.సి.పి.లు చంద్రశేఖర్,ఎం.ఏ.జావీద్, ఏన్. వేంకటేశ్వర్‌రావు, సిహెచ్. చంద్రశేఖర్,పీస్ కమిటీ తరపున హాఫీజ్‌ముజఫర్ ఖాజా అబ్దుల్ మోయిజ్‌తోపాటు పలువురు ఇన్‌స్పెక్టర్లు, ఎస్.ఐ.లు,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుక







మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ ,జిల్లా ఉపాధ్యక్షుడు ఫరూక్, సీనియర్ నాయకులు రాజేందర్ రావు, సందీప్ గౌడ్, షేక్ జాన్ బీ, ఫైజల్, తదితరులు హజరై, కేక్ కట్ చేసి తినిపించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ అన్న హ్యాపీ బర్త్ డే అంటూ ఆయనకు హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

### భాగ్యలక్ష్మి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ సీనియర్ నేత కె. వేంకటేష్




సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః సి.ఎం. ఏ.రేవం త్‌రెడ్డి జన్మదినో త్సవాన్ని పురస్కరిం చుకుని శుక్రవారం చార్మినార్ లోని చారిత్రాత్మక మైన శ్రీ భాగ్యలక్ష్మి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కె. వెంకటేష్ ప్రత్యేకంగా అమ్మవారికి పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా అమ్మవారి పేరిట అర్చన,కు ంకుమార్చన చేయిం చారు. సి.ఎం. ఏ.రేవం త్‌రెడ్డి నిత్యం ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని ఆయన అమ్మవారిని ప్రార్థించారు.

### నేడు-రేపు తాళ్ళగడ్డ కబడ్డీ స్టేడియంలో దేవర కరుణాకర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు-ట్రస్ట్ చైర్మన్ దేవర వంశీ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గుడిమల్కాపూర్ శారదానగర్ సమీపం తాళ్ళగడ్డలోని రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో జనహిత్ చారిటెబుల్ ట్రస్ట్ తరపున,బి.జె.వై.ఎం. ఆధ్వర్యంలో నేడు,రేపు దేవర కరుణాకర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీకి స్టేడియంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవర కరుణాకర్ తనయుడు,ట్రస్ట్ చైర్మన్,బి.జె.వై.ఎం. సెంట్రల్ జిల్లా కార్యదర్శి దే వర వంశీ తెలిపారు. ఈ సందర్భంగా దేవర వంశీ మాట్లాడుతూ మాజీ కార్పొరేటర్,బి.జె.పి. సీనియర్ రాష్ట్ర నేత స్వర్గీయ దేవర కరుణాకర్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా జనహిత్ చారిటెబుల్ ట్రస్ట్ తరపున కార్వాన్ నియోజకవర్గంలోనున్న క్రీడాకారులను ప్రొత్సహించేందుకుగాను క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించి,ఎందరో క్రీడాకారులను ప్రొత్సహించేవారనిఆయన పేర్కొన్నారు. తన తండ్రిగారైన దేవర కరుణాకర్ జ్ఞాపకార్థం శనివారం ఉదయం 10.00 గంటలకు క్రికెట్ పోటీ ప్రారంభంఅయి,ఈ పోటీలు ఆదివారం రోజున ముగుస్తాయని,క్రికెట్ పోటీని గుడిమల్కాపూర్ తాళ్ళగడ్డలోని రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో జనహిత్ చారిటెబుల్ ట్రస్ట్ తరపున,బి.జె.వై.ఎం. ఆధ్వర్యంలో "దేవర కరుణాకర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించి, విజేత జట్టులకు ప్రత్యేకంగా బహుమతులను అందజేస్తున్నట్లు, ఈ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి పలువురు ముఖ్య అతిథులుకూడా హాజరవుతున్నట్లు దేవర వంశీ తెలిపారు.

# ఎలాంటి అనుమతులు లేకుండా డ్రైనేజీ ఏర్పాటు పై కాలనీ వాసుల ఆంధోళన

## అక్రమ డ్రైనేజీ పైప్ లైన్ వ్యవస్థను అడ్డుకున్న గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ వాసులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః నగర శివారు ప్రాంతమైన బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బ్యాంక్ కాలనీ వాసులు, వెంకటేశ్వర కాలనీ వాసుల సౌకర్యార్థం సుమారు ఆరు సంవత్సరాల క్రితం ప్రభుత్వం 4 వందల దయా ఎం.ఎం పైప్ లైన్ తో అంతర్గత డ్రైనేజీని వేశారు. కేవలం రెండు కాలనీలకు మాత్రమే సరిపోయే చిన్న సైజు పైప్ లైన్ కు ఉన్నటువంటి మ్యాన్ హోల్ కు అదనపు భారంగా ఎపిఆర్ క్రిస్టల్ ఎవెన్యూ గేటెడ్ కమ్యూనిటీలోని వారి సుమారు 154 విల్లాల వారు విసర్జించిన యు.జి.డి/ఎస్టీపి వాటర్ ను కోర్టు కేసులో ఉన్న రెవిన్యూ ల్యాండ్‌ను అక్రమ తవ్వకాల ద్వారా భారీ మోటార్లతో ఎత్తి పోతల పథకం ద్వారా రివర్స్ పంపింగ్ చేసేందుకు జిహెచ్‌ఎమ్‌సి, ఆర్ అండ్ బి, రెవిన్యూ శాఖ వారి అనుమతులు ఏమీ లేకుండా ఈనెల మూడో తేదీ ఆదివారం అర్ధరాత్రి సమయంలో కాలనీ వాసులకు తెలియకుండా ఎటువంటి ముందస్తు సమాచారం, ఎన్‌ఓసి లేకుండా నాలుగు జెసిబిల భారీ శబ్దాలతో మా కాలనీ వాసులను భయాంధోళనకు గురి చేస్తు రోడ్డును తవ్వారని గాయత్రినగర్ కాలనీ వాసులు ఆరోపించారు. జలమండలి డిజిఎం రాజగోపాల్, క్రిస్టల్ ఎవెన్యూ అధ్యక్షులు సత్యనారాయణ ల సమక్షంలో వేస్తున్నటువంటి ఈ అక్రమ పైప్ లైన్ గురించి కాలనీ వాసులు దుబాయ్ రాజా, భవాని, భావన శ్రీనివాస్, భద్రారెడ్డి, మనోహర్, వెంకట్‌రెడ్డి, తదితరులు వెళ్లి అడగగా దానికి సంబంధించి తగిన అనుమతులు ఉన్నాయంటు మోసపూరిత మాటలతో పైప్ లైన్ ను తవ్విన గుంతలలో బలవంతంగా వేశారని కాలనీ వాసులు తెలిపారు. పైప్ లైన్‌కు సంబంధించి తగిన అనుమతి పత్రాలు చూయించిన తరువాతనే మాన్ హోల్‌కు కలపాలంటు పట్టు బట్టి ఆపించేశారు. కాలనీ వాసులు అడిగిన అనంతరం వారు ఇచ్చిన పత్రాలను పరిశీలించగా పై విషయాలతో పాటు కాలనీ పేరు మార్చిన విషయం కూడా గమనించడం జరిగిందని, సాంక్షన్ ఆర్డర్‌ను కూడా విస్మరిస్తు వేరొక సొసైటీకి చెందిన డ్రైనేజీలైన్‌ను సుమారు 4 వందల మీటర్ల దూరం రోడ్‌ను అక్రమంగా తవ్వించి కలిపేవిషయమైగత రాత్రి గాయత్రినగర్‌బ్యాంక్ కాలనీ వాసులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రజాప్రాయాలను సేకరించి సుమారు వంద మంది కాలనీ వాసులు ముక్త కంఠంతో వ్యతిరేకించడం జరిగిందని కాలనీ వాసులు తెలిపారు. ఇప్పటికే చాలీ చాలని లెవల్స్ తో ఉన్న మా కాలనీకి వేరొక డ్రైనేజీ కనెక్షన్ ఇస్తే ఇవి పొంగి పొర్లి నానా నరకయాతన అనుభవించాల్సి వస్తుందని కాలనీ వాసులు వాపో




యారు. అనైతికమైన అక్రమ డ్రైనేజీ కనెక్షన్‌ను ఆపాలంటూ స్థానిక శాసనసభ్యులు, జలమండలి డిజియంలకు వినతి పత్రాలు కూడా ఇచ్చినట్లు కాలనీ వాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, దయాకర్ ముదిరాజ్, మనోజ్, శ్రీకాంత్, శ్యామ్,మధు, మల్లికార్జున్, అంజిరెడ్డి, యాదిరెడ్డి, శివప్రసాద్, నరసింహారావు, ప్రభాకర్, రుక్మిణి, రేణుక, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మలేషియాలో మైటా దశాబ్ది వేడుకలు

## పాల్గొన్న మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్, రవీందర్ యాదవ్



చందానగర్,మేజర్ న్యూస్ : భారాస అధినేత కేసీఆర్ ప్రపంచంలోని నలుమూలలలోని తెలంగాణ వారిని ఒక్కటిగా చేశారన్నారు. మలేషియాలోని తెలంగాణ వారికి అండగా ఉండేందుకు మైటా ఏర్పాటును ప్రోత్సహించారని గుర్తు చేశారు. మలేషియాలో నిర్వహిస్తున్న మైటా దశాబ్ది వేడుకలకు మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ తో పాటు రవీందర్ యాదవ్ వేడుకలకు బయలుదేరి మలేషియా చేరుకున్నారు. . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తొలి నాళ్లలో మలేషియాలోని తెలంగాణ ప్రజలు... మలేషియా తెలంగాణ అసోసియేషన్ ను ఏర్పాటు చేశారు. మైటా ఏర్పాటై పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.



కాప్రా మేజర్ న్యూస్..తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ కార్యాలయం ప్రారంభోత్సవ సందర్భంగా శుక్రవారం చైర్మన్ కల్వ సుజాత గుప్త ని ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రెబెల్లి శ్రీనివాస్ గుప్త , రాముని తిరుమలేష్ గుప్త ,గంప కృఎష్ణ గుప్తా ,రాయల శ్రవణ్ గుప్తా నంగునూరు అశోక్ గుప్తా బెలిదే అశోక్ గుప్త పాల్గొన్నారు.

# మిర్జాలగూడాలో సీసీ రోడ్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గౌతం నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మిర్జాలగూడాలో శుక్రవారం సీసీ రోడ్ పనులు లాంఛనంగా ప్రారంభమైనాయి. దర్గా నుంచి ప్రేరణ టవర్స్ వరకు 17 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ పనులను ఎమ్మెల్యే, డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ తో కలిసి భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్థానిక కార్పొరేటర్లు, అధికారులు,ప్రజలందరి సహకారంతో మల్కాజిగిరి నియోజకవర్గాన్ని అభివృాఎద్ధి పథంలో మరింత ముందుకు తీసుకుని వెళుతున్నానని వివరించారు. డివిజన్ లోని పలు కాలనీలు, బస్తీలలో నెలకొన్న స్థానిక సమస్యల తీవ్రతను బట్టి వాటి పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇస్తున్నానని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ లౌక్య, ఏఈ దివ్య జ్యోతి, వర్క్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం, గౌతమ్ నగర్ డివిజన్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.


# అక్టోబర్24లో అత్యధికంగా నెలవారీ 20,056 ట్రాక్టర్ల విక్రయాలతో సోనాలికా రికార్డు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఇటీవల ముగిసిన అతిపెద్ద పండుగ సీజన్‌లో రైతులకు గరిష్ట ఆనందాన్ని అందజేస్తూ భారతదేశపు నంబర్ 1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ సోనాలికా ట్రాక్టర్స్ అక్టోబర్‌లోఅత్యధిక నెలవారీ మొత్తం విక్రయాల రికార్డు 20,056తో సరికొత్త శిఖరాగ్రానికి చేరుకుంది. ’24. సోనాలికా ట్రాక్టర్‌ల చరిత్రలో అతిపెద్ద నెలవారీ పనితీరు రైతులకు అనుకూలీ కరించిన ట్రాక్టర్‌ని కలిగి ఉండటాన్ని సులభతరం చేయడం, స్థిరమైన వ్యవసాయ శ్రేయస్సును స్వీకరించడం దాని లక్ష్యం.సోనాలికా ట్రాక్టర్స్ విశ్వసనీయ బ్రాండ్‌గా కొనసాగుతోంది. ఇది రైతులలో పరివర్తన వృద్ధిని ప్రోత్సహిస్తుంది. అత్యంతశక్తివంతమైనవ హెవీ డ్యూటీ ట్రాక్టర్‌లతో వ్యవసాయ రంగాన్ని మెరుగుపరుస్తుంది. అతిపెద్ద పండుగల సీజన్‌లో, కంపెనీవార్షిక 'హెవీ డ్యూటీ ధమాకా' రైతులకు సరసమైన ,దరలకు అధునాతన సాంకేతికతతో నడిచే ట్రాక్టర్‌లను అందజేస్తుంది. రైతులు జీవితంలో ముందుకు సాగడానికి ఒకముఖ్యమైన సహాయక యంత్రాంగాన్ని అందిస్తుంది. దేశంలో విశాలమైన డీలర్‌షిప్ నెట్‌వర్క్‌తో, ప్రాంతీయ రైతుల అవసరాలకు అనుగుణంగా అనుకూలీకరించిన విత్తనసరైన ఉత్పత్తి ప్లేస్ మెంట్‌ను కంపెనీ నిర్ధారిస్తుంది. అసాధారణమైన పనితీరును అందించడానికి పతిట్రాక్టర్‌తో నాణ్యతకు కట్టుబడిఉంది. ఈఅపూర్వమైన విజయంపై ఆలోచనలనుపం చుకుంటూ ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ మిలాన్ మిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రామన్ మిట్టల్, గత నెలవారీ రికార్డు లన్నింటినీ అత్యుత్తమంగా 20,056 ట్రాక్టర్ అమ్మకాలతో అధిగమించినందుకు మేము సంతోషిస్తున్నామన్నారు. ఇది మా వ్యవసాయ సంఘంతో పంచుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. ప్రతి రైతుకు సరైన ట్రాక్టర్ అందుబాటులో ఉండేలా చేయడంలో మా గొప్ప ప్రేరణ ఉంది-విశ్వసనీయమైనది. అనుకూలీకరిం




చినది, వారి అవసరాలకు ప్రత్యేక ంగా సరిపోయేది-సుస్థిరమైన శ్రేయస్సు వైపు వారిప్రయాణానికి మద్దతు ఇస్తుంది. మేము ఈ సంవత్సరపు ఈ మైలురాయి ప్రదర్శనను జరుపు కుంటున్నప్పుడు, ఈ సాఫల్యం రైతులను అడుగడుగునా శక్తివంతం చేసేలా రూపొందించబడిన తెలివైన, భారీ-డ్యూటీ ట్రాక్టర్‌ల యొక్క తదుపరి తరాన్ని అభివృద్ధి చేయడానికి మా నిబద్ధతను పునరుద్ధరిస్తుంది.

# బిఎన్‌రెడ్డినగర్ కాలనీ ఫేస్ –3లో పార్కును సందర్శించిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బిఎన్‌రెడ్డినగర్ ఫేస్ – 3 కాలనీలో హెచ్‌ఎమ్‌డిఎ పార్కును కాలనీ సభ్యులతో కలిసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సందర్శించారు. పార్కులో చెత్త చెదారాలు ఎప్పటికపుడు శుభ్రం చేయాలని, పార్కును పరిశుభ్రంగా ఉంచాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ సిబ్బందికి సూచించారు. పార్కులో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా కాలనీ వాసులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సాయి నికేతన్, ఉపాధ్యక్షులు సురేష్‌కుమార్, శ్యామ్‌కుమార్, బియం రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 08)ః తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ఆధ్వర్యంలో మణికొండ మున్సిపల్ అల్కాపూర్ చౌరస్తా జంక్షన్‌లో బాణాసంచా కాల్చి కేక్ కట్‌చేసి నాయకులతో వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు జితేందర్, వర్కింగ్‌ప్రసిడెంట్ కిరణ్, కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, రామక్రిష్ణారెడ్డి, పురుషోత్తం, తాజ్‌బాయ్, సినియర్ నాయకులు నరేష్, ముత్యాలు, శ్రీరాములు, ఏరోళ్ల రాజు, కె.రవికాంత్, పిట్టల సత్యనారాయణ, మహేష్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్, మైనార్టి అధ్యక్షురాలు షేక్ హాజీ, మహిళా అధ్యక్షురాలు కె. శ్రవన్, కె.పవన్, పృధ్వీరాజ్, కె. కార్తీక్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రమేష్, బషీర్, ప్రభావత్ శ్రీనివాస్, పద్మ శ్రవణ్, మహేందర్‌రెడ్డి, ప్రదీప్, బల్వంత్‌రెడ్డి, మోస్సిన్ సావిత్రి, రమాదేవి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

In the Court of I Addl. Junior Civil Judge-cum-V Addl. Metropolitan Magistrate, Medchal-Malkajgiri District At L.B.Nagar.
O.S.No.1721/2021
BETWEEN
CANARA BANK, Uppal2 Branch, Hyderabad
AND
1 M/s Vaibhava Laxmi Podupu Sangam C/o Nampally Vijaya Laxmi, W/o N. Nagesh, H.No.4-7-9/1/20/1, RaghavendraNagar,Johnson School, Nacharam, Hyderabad-500 076(Cell No.9182334366)
2. Nampally Vijaya Laxmi (1st Leader),W/o N. Nagesh, H.No.4-7-9/1/20/1, Raghavendra Nagar, Johnson School, Nacharam, Hyderabad-500 076 (Cell No.9505658102 - Email: nageshn53@gmail.com)
3. Bairapaka Renuka (2nd Leader), W/o B. Anjaneyulu, H.No.21-96/6, Chilkanagar, Beside Shivalayam, Uppal, Hyderabad-500 039 (Cell No.9000525878).

Take Notice that the Plaintiff Bank have filed the said suit against you for recovery of Rs.6,62,759/- with Interest at 10.65% per annum thereon from 01-11-2021.The suit is posted to 23-12-2024 for your appearance before thel Addl. Junior Civil Judge-cum-V Addl. Metropolitan Magistrate, Medchal-Malkajgiri District At L.B.Nagar. If you fail to appear in person or through an Advocate on 23-12-2024 at 10.30 am before the above court, you will be set ex-parte and the suit may be decided by the Court in your absence.

(BY ORDER OF THE COURT)
Y.M.KANTAIAH, Advocate
H.No.8-1-18/49/2, Kranthinagar, Karmanghat, Hyderabad - 500 0079
Cell: 94416 97962 - Ph.No.040-24097962

# జూబ్లీహిల్స్ శ్రీచైతన్య విద్యార్థుల హ్యాట్రిక్ వరల్డ్ రికార్డ్



జూబ్లీహిల్స్, మేజర్‌న్యూస్: మూడు గంటల వ్యవధిలో 600 గణిత ఫార్ములాలను ఏకకాలంలో పఠించడం ద్వారా శ్రీచైతన్య విద్యా సంస్థల విద్యార్థులు రికార్డు సృష్టించారు. యూకేలోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ప్రతినిధుల పర్యవేక్షణలో



బుధవారం జరిగిన ఈకార్యక్రమంలో స్థానిక జూబ్లీహిల్స్ శ్రీచైతన్య బ్రాంచ్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇందులో 20 రాష్ట్రాలకు చెందిన సుమారు పదివేల మంది విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా భాగస్వాములయ్యారు. 2023లో 100 నిమిషాల్లో 1-100 మ్యాథ్స్ టేబుల్స్ పఠించడం ద్వారా వరల్డ్ రికార్డ్ సాధించామని శ్రీచైతన్య స్కూల్ డైరెక్టర్ బీ. సీమ తెలిపారు. ఈసారి గణిత ఫార్ములాలను పఠించడం ద్వారా జూబ్లీహిల్స్ శ్రీచైతన్య విద్యార్థులు 24 మంది హ్యాట్రిక్ వరల్డ్ రికార్డ్ కార్యక్రమంలో వారి ప్రతిభను చూపించారని వెల్లడించారు. అనంతరం వరల్డ్ బుక్ రికార్డ్స్ సంస్థ ప్రతినిధులు శ్రీచైతన్య విద్యాసంస్థకు



"సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డ్" ప్రదానం చేశారు. జూబ్లీహిల్స్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ నిరోష ఈ విజయానికి ప్రోత్సహించిన, సహకరించిన శ్రీచైతన్య సీఓఏ పుష్పవల్లి, ఏజీఎం శివరామకృష్ణ, ఆర్ఐ అనితా, అకడమిక్ జోనల్ కో-ఆర్డినేటర్ సునీత, జూబ్లీహిల్స్ ప్రైమరీ ఇన్‌చార్జి రీనా, ప్రాథమిక విభాగానికి చెందిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు.శుక్రవారం వివేకానంద నగర్ కాలనీ లోని ఆయన కార్యాలయంలో మాదాపూర్ డివిజన్ మాతృశ్రీ నగర్ కాలనీకి చెందిన వివిఎన్‌ఎస్‌ఆర్ రవితేజకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.28 వేల చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ పేదల అభివృద్ధి కోసం సీఎం రేవంతి రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

## కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలిక సదుపాయాలు కల్పనకు తన శాయశక్తులా కృషి చేస్తున్నానని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని శివ సాయినగర్ కోర్ట్ లైన్ లో నూతన సీసీ రోడ్ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...రోడ్ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. డివిజన్ అభివృద్ధే ధ్యేయంగా తాను ముందడుగు వేస్తున్నానని తెలిపారు. నిరంతరం తాను డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలలో పర్యటిస్తూ, ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నట్లు చెప్పారు.వారికి కావాల్సిన కనీస సౌకర్యాలైన రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ తదితర ఏర్పాటు చేస్తున్నానని చెప్పారు. నిధుల లభ్యతను బట్టి ఆయా అభివృద్ధి పనులు చేపడుతున్న ట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈ సత్యలక్ష్మి, కాలనీ వాసులు రాఘవ, పంజా శ్రీనివాస్, రామకృష్ణ, రాకేష్, శివ, బీజేపీ నాయకులు ఓం ప్రకాష్, జ్యోతి,మల్లేష్ యాదవ్, సాయిసురేష్, శ్రీకాంత, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి కృషి ఫలితమే కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. 10 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజా సమస్యలపై పోరాటం అలాగే పార్టీ బలోపేతానికి రేవంత్ రెడ్డి చేసిన కృషి ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిందన్న వాస్తవాన్ని మనమంతా గుర్తు చేసుకోవాలని పీజేఆర్ ఎస్పీఆర్‌హిల్స్ ఉమ్మడి బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షులు వేముల యాదయ్య పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినమును పురస్కరించుకొని సంఘం కమిటీ సభ్యులు శుక్రవారం కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ జిందాబాద్, రేవంత్ రెడ్డి న్యాయకత్వం వర్ధిల్లాలి అంటు నినాదాలు చేశారు. అనంతరం వేముల యాదయ్య మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పథకాలతో ప్రజల ముందుకు వచ్చి వారి మనస్సులు కుదట పడే విధంగా పాలన సాగించడం సంతోషాన్ని కల్గిస్తుంది. మునుముందు కూడా ఇలా అందరి సహకారంతో తెలంగాణ అభివృద్ధి అలాగే ప్రజల సమస్యల పరిష్కారానికి అనేక సంక్షేమ పథకాలు అమలు పరుచాలని సీఎంను కోరుతున్నామన్నారు. భగవంతుడి దీవెనలు రేవంత్ రెడ్డిపై ఎల్లప్పుడు ఉండాలని వేడుకున్నారు. నెలకొన్న సమస్యలపై సంఘం కమిటీ చేసిన విజ్ఞప్తికి స్పందిస్తు మాకు అండగా ఉంటు బస్తీలలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న కార్పొరేటర్ సీఎన్.రెడ్డికి యాదయ్య, కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎం.సీతారాం రెడ్డి, గొలుసుల ఎల్లయ్య, ఎం.బాలయ్య, ఆర్.యాదయ్య, ముద్దంగుల శేఖర్, మల్లేష్ యాదవ్, వి.వెంకటేష్ , వి.శేఖర్, కృష్ణా చారి, ఇ.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మలక్‌పేట్‌లో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

మలక్పేట్, మేజర్ న్యూస్ :తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి జన్మదిన వేడుకలను శుక్రవారం మధ్యాహ్నం సమయంలో మాజీ సలీం నగర్ కార్పొరేటర్, ప్రస్తుత టి పి సి సి ప్రధాన కార్యదర్శి చేకోలేకర్ శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు సలీం నగర్ ముసరాంబాగ్ డివిజన్లో అట్ట హసంగా నిర్వహించారు. గురువారం అర్ధరాత్రి 12 గంటల 1 నిమిషం దాటంగానే సలీం నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చేకులేకర్ శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన సంబరాలకు, కాంగ్రెస్ పార్టీ లీడర్లు,కార్యకర్తల సమావేశంలో శ్రీనివాస్ గారు హాజరై కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి,మిఠాయిలు పంచి,అన్నదానం కార్యక్రమం చేసి తమ అభిమాన నేత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్స్ బాబు శ్రీనివాస్,షహీద్, కిషన్ సింగ్, లింగాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు




సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు నాగులూరి సాయిబాబా నేతృత్వంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిలకలగూడాలోని కాంగ్రెస పార్టీ కార్యాలయంలో బర్త్‌డే కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుతూ సీఎం రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు సందడిగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జలంధర్ రెడ్డి, శ్యామ్, అంజి, వెంకట్, మనోహర్ బాబు, బొట్టు శ్రీను, రవిశంకర్, లలిత, రామలీల, ఉమాదేవి, అభిషేక్, రవిముదిరాజ్, సతీష్, ప్రమోద్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జీవన్ దాన్ నోడల్ అధికారిగా నిమ్స్ ఆస్పత్రి నెఫ్రాలజీ విభాగం అధిపతిగా పనిచేస్తున్న శ్రీ భూషణ్ రాజు నియామకం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: నిమ్స్ ఆస్పత్రి నెఫ్రాలజీ విభాగం అధిపతిగా పనిచేస్తున్న శ్రీ భూషణ్ రాజును జీవన్ దాన్ నోడల్ అధికారిగా నియమితులైనారు. ఈ మేరకు శుక్రవారం డిఎంఈ కార్యాలయంలో డీఎంఈ డాక్టర్ ఎన్ వాణి సంబంధిత పత్రాన్ని ఆయనకు అందజేశారు. జీవన్ దాన్ నోడల్ అధికారిగా బాధ్యతలు తీసుకున్న నెఫ్రాలజీ సీనియర్ ప్రొఫెసర్ శ్రీ భూషణ్ రాజు కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులకు మెరుగైన చికిత్స అందించడం, జీవన్ దాన్ పథకం కింద అర్హులైన వారికి కిడ్నీ మార్పిడి శాస్త్ర చికిత్సలు చేపడుతున్నామని, ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంతో పాటు పారదర్శకంగా ఉండేలాగా తన వంతు కృషి చేస్తానని డాక్టర్ శ్రీ భూషణ్ రాజు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు శ్రీ భూషణ్ రాజును అభినందించారు.

# అట్టహాసంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం మల్కాజిగిరిలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాలు మేరకు మల్కాజిగిరి చౌరస్తా, ఆనంద్ బాగ్ క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సంబురాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ముఖ్య అతిథిగా హజరై కేక్ కటింగ్ చేసి, హ్యాపీ బర్త్ డే సీఎం రేవంత్ రెడ్డి సారూ... అంటూ హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు, ఆశా వర్కర్లకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ...దమ్మున్న నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నిధులు కొరత ఉన్నప్పటికీ లెక్క చేయకుండా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలను విజయవంతంగా అమలు చేస్తున్నారని తెలిపారు. గత 10 ఏళ్ళ దోపిడీ, ఆరాచక,నియంతృత్వ పాలనకు చరమగీతం పాడి రేవంత్ రెడ్డి ప్రజాపాలన అందచేశారన్నారు. రేవంత్ అన్న

మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ



సంపూర్ణ ఆరోగ్యంతో నిండునూరేళ్ళు సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, జితేంద్రనాథ్, మాజీ కౌన్సిలర్లు ఎస్ ఆర్ ప్రసాద్, ఇందిరా ప్రియదర్శిని,కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు జీఎన్ వీ సతీష్ కుమార్, గుండా నిరంజన్, చరణ్ జిత్ గౌడ్, సంపత్ గౌడ్, పోతుల వినోద్ యాదవ్, రాజేందర్ రావు, సిలుముల కృష్ణ, ఫరూక్, షకిల్, వైనాల ప్రవీణ్, కొండగౌడ్, సంతోష్ రాందాస్,పిట్టల నాగరాజు, సిరిగిరి రాజు,సురేష్ సింగ్, బాబు, సత్యనారాయణ, నరేందర్ గౌడ్, నాగేష్ గౌడ్, ఫరీద్, యాద గిరి,కిషోర్,రోజా రమణి, షేక్ జాన్ బీ,నిర్మల, లాస్య,సంగీత,ప్రభ, లక్ష్మి, మహాలక్ష్మి, శ్రీరామ్, చెన్నారెడ్డి, పరమేష్, సురేష్ సింగ్, కన్నెమల్ల నాగరాజు, మోసిన్, వసంత, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ రంగంలో దేశం దూసుకుపోతున్నది

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : డిజిటల్ రంగంలో దేశం దూసుకుపోతున్నదని ఇతర దేశాలకి మించి మేక్ ఇన్ ఇండియాలో భాగంగా డిజిటల్ ఉత్పత్తులు మన దేశంలో తయారవుతున్నాయని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం అమీర్‌పేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కేతినేని డిజిటల్స్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో చిన్న చిన్న సమావేశాలతో పాటు భారీ బహిరంగ సభలు ఏర్పాటు చేసినప్పుడు సాధారణ స్క్రీన్స్ మాత్రమే ఉండేవని పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా నేడు ఎల్‌ఈడీ స్క్రీన్స్ వినియోగం పెరిగిందని నగరంలో ఇంత పెద్ద ఎత్తున స్క్రీన్స్‌కు సంబంధించిన స్టోర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని కేతినేని డిజిటల్స్ అధినేత, అమీర్‌పేట్ కార్పొరేటర్ కేతినేని సరళను అభినందించారు. ఈ కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, దర్శకుడు వైవీఎస్. చౌదరి, కళామందిర్ కళ్యాణ్, మా ఆర్ట్స్ అధినేత చింతల రామారావు, చింతల రవికుమార్, చెన్నుపాటి శ్రీను తదితదరులు పాల్గొన్నారు.

# బిసిలకు అన్యాయం జరిగితే మాత్రం బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బీసీ కులగణన పేరిట ప్రజలను మోసం చేస్తే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు అని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఇంటి వద్ద జిహెచ్ఎంసి అధికారులు సమగ్ర ఇంటిటి కుటుంబ సర్వే చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బిసి కులగణన సర్వేను స్వాగతిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. కానీ ఎమ్మెల్యేలకు ఏలాంటి సమాచారం ఇవ్వకుండా అసెంబ్లీ పెట్టకుండా సొంత నిర్ణయాలతో ప్రభుత్వం సర్వేను చేపట్టడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రజలకు ఉన్న అనుమానాలను అడుగుతుంటే ఎమ్మెల్యే ఏమి చెప్పలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. బిసి సర్వేలో కులం వివరాలు కాకుండా ఆస్తుల వివరాలు , అకౌంట్ వివరాలు తెలుసుకొనడం 56 పేజీల పుస్తకం సర్వే కొరకునా ప్రజలను కోసం చేయుటకు సర్వే చేస్తున్నారా అని ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్నారు. కానీ బిసిలకు అన్యాయం జరిగితే మాత్రం బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు అని ఎమ్మెల్యే కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు బిసి కుల గణనతో పాటుగా ఎస్సి వర్గీకరణ చేపట్టాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ రంగారావు, బిసి కృష్ణయ్య డివిజన్ అధ్యక్షులు సంతోష్, జిహెచ్ఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ పీస్ కౌన్సిల్ మహాసభకు భారత దేశ ప్రతినిధిగా డాక్టర్ దిడ్డి సుధాకర్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నేపాల్ రాజధాని ఖాట్మండులో ఈ నెల 9 వ తేదీ నుండి 11 వ తేదీ వరకు జరగనున్న ఐక్యరాజ్యసమితికి అనుబంధంగా ఉన్న వరల్డ్ పీస్ కౌన్సిల్ మహాసభలకు అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం (ఐపీసో) జాతీయ అధ్యక్షవర్గ సభ్యులు డాక్టర్ దిడ్డి సుధాకర్ భారత దేశ ప్రతినిధిగా హాజరుకానున్నారని ఐపీసో తెలంగాణ రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కె.వి.ఎల్ తెలిపారు. ఈ సందర్భంగా హిమాయత్ నగర్, అమృత ఎస్టేట్స్ ఐపీసో రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఐపీసో తెలంగాణ రాష్ట్ర కమిటీ డాక్టర్ దిడ్డి సుధాకర్ ను ఘనంగా సత్కరించింది. అనంతరం డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ.. వరల్డ్ పీస్ కౌన్సిల్ అనేది 100 కంటే ఎక్కువ దేశాలలో ఉన్న అతిపెద్ద అంతర్జాతీయ శాంతి నిర్మాణ సంస్థ అని, రష్యా ఉక్రెయిన్ మరియు మధ్యప్రాచ్యంలో జరుగుతున్న క్రూరమైన యుద్ధాలు, మారణహెూమం నేడు జరుగుతున్న తరుణంలో ఈ మహాసభ నేపాల్ లో జరుగుతుండటం ప్రాముఖ్యతను సంతరించుకున్నవని అన్నారు. దేశాల మధ్య యుద్ధాల నివారణ, ప్రపంచ శాంతి, నిరాయుధీకరణ, ప్రపంచ భద్రత, స్వాతంత్ర్యం, ఆర్థిక, సామాజిక న్యాయం, అభివృద్ధి, పర్యావరణం, మానవ హక్కులు మరియు సాంస్కృతిక వారసత్వం పరిరక్షణ వంటి అంశాలపై ఈ మహాసభలలో చేర్చించి పలు తీర్మానాలు చేయడం జరుగుతుందని అయన తెలిపారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజలకు మరియు విముక్తి ఉద్యమాలకు సంఘీభావం మరియు మద్దతు తెలిపేందుకు ఉద్యమ కార్యాచరని ఈ మహాసభ నిర్ణయిస్తుందని డాక్టర్ దిడ్డి సుధాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐపీసో రాష్ట్ర అధ్యక్ష వర్గ సభ్యులు ఎం ఆర్ జి వినోద్ రెడ్డి ,డాక్టర్ తిప్పర్తి యాదయ్య ,మెట్ల జగన్, హైదరాబాద్ నగరం ప్రధాన కార్యదర్శి రామరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. నగేష్, అంజన్ కుమార్, లింగమూర్తి , డాక్టర్ నరసింహ మూర్తి, మరియు కోశాధికారి జగన్ మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా స్పోర్ట్స్ డేని నిర్వహించిన విజ్ఞాన జ్యోతి పబ్లిక్ స్కూల్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గం మధురానగర్ లో ఉన్న విజ్ఞాన జ్యోతి పబ్లిక్ స్కూల్ వార్షిక స్పోర్ట్స్ డేని శుక్రవారం కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన జ్యోతి స్కూల్ విద్యార్థులు తాము చదువులోనే కాక క్రీడల్లో కూడా ఉన్నత శిఖరాలను చేరుకోగలమని నిరూపించారు. ఈ స్పోర్ట్స్ డే కార్యక్రమానికి మాజీ ఐపీఎస్ అధికారి రాజు త్రివేది ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, సహనం శ్రద్ధతో ప్రేమిస్తే అనుకున్నది సాధించగలమని తెలిపారు. అలాగే చిన్నారులను తీర్చిదిద్దడంలో అధ్యాపకులు తల్లిదండ్రులు తోడ్పాటు ఎంతైనా అవసరం ఉందన్నారు. నేటి చిన్నారులే రేపటి పౌరులని వారిని సరైన త్రో వలో నడపడం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన జ్యోతి చైర్మన్ జి కృష్ణ ప్రసాద్, విజ్ఞాన జ్యోతి నెంబర్స్ పాల్గొన్నారు. ముందు సీనియర్ ప్రిన్సిపల్ జె అరుణ కుమారి మాట్లాడుతూ 2024 సి బి ఎస్ సి పదవ తరగతిలో 100 శాతం పాస్ అవడం గర్వించదగ్గ విషయం అన్నారు. యూకేజీ, ఎల్కేజీ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాలి.





## మూసాపేట సర్కిల్ డిసిగా వంశీకృష్ణ బాధ్యతలు



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : అల్లపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ శుక్రవారం మూసాపేట్ సర్కిల్ డిప్యుటీ కమిషనర్‌గా వంశీకృష్ణ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహాబేగం, మేడ్చల్‌జిల్లా మైనారిటీ అధ్యక్షుడు గౌసుద్దీన్, మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావన్, బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం తెలియజేసారు.



## మాల, ఉపకులాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలి

హైదరాబాద్ / మేజర్ న్యూస్ : తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్లో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నిక్షల్లో మాల, ఉపకులాలు పోటీలో నిలవాలని మాల మహానాడు, జాతీయ అధ్యక్షులు. పబ్బతి శ్రీకృష్ణ పిలుపు నిచ్చారు. శుక్రవారం సైఫా బాద్, బిర్లా మందిర్ వద్ద ఆయన మాట్లాడుతూ మాల జాతిని తక్కువ చేసి లెక్కల్లో చూపించడానికి ప్రభుత్వాలు సిద్ధం అయ్యాయని ఆరోపించారు. చెయ్యని నేరానికి దోషులుగా సమాజానికి చూపించిన అగ్రవర్ణాల పార్టీలకు బుద్ది చెప్పడానికి సర్పంచుల నుండి కార్పోరేటర్ వరకు మాలలు పోటీలో నిలబడాలని శ్రీకృష్ణ విజ్ఞప్తి చేశారు. దోపిడీ పార్టీలకు గుణపాఠం చెప్పాలని కోరారు.

# దోభిఘాట్ స్థలంలో అక్రమ నిర్మాణాలను అడ్డుకోండి

## రజకులకే ఆ స్థలాన్ని కేటాయించాలి
## కలెక్టర్‌కు, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినతి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని జ్యోతి నగర్ లో రజకులకు చెందిన ధోభిఘాట్ స్థలంలో అక్రమ నిర్మాణాలను అడ్డుకొని, ఆ స్థలాన్ని తిరిగి రజకులకే కేటాయించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన, రజకులతో కలిసి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పాత్రోకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...దశాబ్దాలుగా రజకులు, ఇక్కడే ధోభిఘాట్ ఏర్పాటు చేసుకుని తమ కులవృాఎత్తి చేసుకుంటూ జీవనోపాధి సాగిస్తున్నారన్నారు. గతంలో ఈ దోభిఘాట్ ను అధునాతన సౌకర్యాలతో నిర్మించి ఇస్తామని బల్దియా అధికారులు రజకులను హమీనివ్వడంతో రజకులు ఈ కూల్చివేతకు అంగీకరించారని తెలిపారు. దోభిఘాట్ ను కూల్చివేసిన అనంతరం చుట్టూ ప్రహారి గోడను నిర్మించిన తర్వాత స్థానికులు కొందరు, ఈ ధోబిఘాట్ స్థలం కాలనీకి చెందినదని తమ స్వార్థ పూరిత ఆలోచనలతో అడ్డంకులు సృాఎష్టిస్తున్నారని చెప్పారు.ఇదిలా ఉంటే ఈ దోభిఘాట్లో రజకులు ఏర్పాటు చేసిన తెలంగాణ వీరనారి చాకలి ( చిట్యాల) ఐలమ్మ విగ్రహాన్ని కూడా గుర్తు తెలియని దుండగులు తొలగించడం శోచనీయమన్నారు. మల్కాజిగిరిలో రజకుల పట్ల వివక్షత పెరిగిపోతుందన్నారు. రజకులకు న్యాయం జరిగేంత వరకూ తాను అండగా ఉంటానన్నారు. చట్టబద్ధంగా పోరాటం చేసేందుకు రజకులకు అన్ని విధాలుగా అంటే న్యాయవాదులకు అయ్యే ఖర్చులతో సహా తానే భరిస్తానని, అవసరమైతే హై కోర్టుకు వెళ్లి రజకులకు తిరిగి దోభిఘాట్ స్థలాన్ని అప్పగించేంత వరకు తాను వారి పక్షాన నిలిచి పోరాడతానని స్పష్టం చేశారు. అలాగే అన్నపూర్ణ సొసైటీ లోని దోభిఘాట్ స్థలంలో వెస్లీ సొసైటీ చొరబడి, ఇది తమ స్థలమని అక్రమంగా నిర్మాణం చేపట్టిన విషయాన్ని కలెక్టర్ కు తెలియజేశారు. ఈ విషయమై అధికారిక సర్వే నిర్వహించి రజకులకు స్థలాన్ని కబ్జాకోరుల చెరనుండి విడిపించి రజకులకు అప్పగించాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి కోరారు.

# గాంధీ రోగులకు పండ్లు పంపిణీ

ఫోటో రైటప్: గాంధీ రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాగులూరి సాయిబాబా, సూపరింటెండెంట్ రాజకుమారి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ వైస్ ఛైర్మన్ నాగులూరి సాయిబాబా నేతృత్వంలో శుక్రవారం సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. గాంధీ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ సీహెచ్ఎన్ రాజకుమారి, ఆర్ఎంఓ-1 శేషాద్రిలు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నరు. పలు వార్డులు తిరుగుతూ రోగులకు పండ్లు పంచుతూ వారి ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకుని త్వరితగతిన స్వస్థత చూకూరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ యోగేందర్, కాంగ్రెస్ నాయకులు జలంధర్ రెడ్డి, శ్యామ్, అంజి, వెంకట్, మనోహర్ బాబు, బొట్టు శ్రీను, రవి శంకర్, లలిత, రామలీల, ఉమాదేవి, సతీష్, ప్రమోద్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హిమాయత్ నగర్‌లో ముఖ్యమంత్రి 55వ జన్మదిన వేడుకలు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 55 జన్మదిన వేడుకలు హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ బగ్గీ ఖానా బస్తీ లో పేదలకి దుప్పట్లు పంచి, కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేదల ప్రభుత్వానికి రథసారధిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ కార్యక్రమాలతో ప్రభుత్వాన్ని పరుగులు పెట్టిస్తున్నాడని కొనియాడారు. ఇందిరమ్మ రాజ్యాన్ని తన పాలనలో ప్రజలకు చూపిస్తూ మరో 10 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వానికి సుస్థిరతను చికూర్చుతున్నాడని అన్నారు. ఎన్నికల వాగ్దానాలు తూచా తప్పకుండా అమలు పరుస్తూ కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్ గాంధీకి అత్యంత ఆప్తుడుగా మారడం రాష్ట్రానికి గర్వకారణం అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో కులగణనను మొదలుపెట్టి రాష్ట్రాన్ని దేశానికి దిక్సూచిగా మార్చిన ధీరుడు రేవంత్ రెడ్డి అన్నారు. మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, రైతు రుణమాఫీ ,నిరుద్యోగులకు ఉద్యోగాలను కల్పిస్తూ దేశంలోనే సాటిలేని ముఖ్యమంత్రిగా సాగుతుండడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జాకీ, సందీప్, అశ్విన్, పూర్ణచందర్, జోసఫ్, బాలకృాఎష్ణ, నదీమ్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినమును పురస్కరించుకొని కార్పొరేటర్ సీఎన్.రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ మేరకు రహ్మత్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలతో కలిసి సీఎన్.రెడ్డి భారీ కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. అనంతరం సీఎన్.రెడ్డి మాట్లాడుతూ గడిచిన కొద్ది కాలంలోనే రాష్ట్రంలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించి ఆఆ సమస్యల శాశ్వత పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలు తప్పకుండా నెరవేర్చాడానికి సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారు. ఆయన ఆలోచనంతా ఒక్కటే అవినీతికి తావు లేకుండా అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాలి ఆ దిశగా కార్యచరణ రూపొందించుకొని ముందుకు వెళ్లాలని కాంగ్రెస్ ప్రభుత్వం యోచిస్తుందని పేర్కొంటు సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రామచంద్రపురం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన మాదాపూర్ డీసీపీ





మాదాపూర్,మేజర్ న్యూస్ : సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని రామచంద్రపురం పోలీస్ స్టేషన్ ను శుక్రవారం మాదాపూర్ జోన్ డీసీపీ డా.జి.వినీత్ ఆకస్మిక తనిఖీ చేశారు.అనంతరం సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.పరిసరాలను సందర్శించి పోలీసు స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణపై నిశితంగా పరిశీలించారు.విధుల్లో భాగంగా పోలీసులు మెయింటేన్ చేసే రిసెప్షన్, జీడీ ఎంట్రీ తదితర ప్రతీ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. సైబర్ నేరాల విషయంలో ప్రభుత్వం చేస్తున్న సూచనలను పాటించాలని తెలియజేశారు. శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారం ప్రాధాన్యతగా విధులుండాలని ఆదేశించారు. పోలీసులు అంకితభావంతో విధులను నిర్వర్తించాలన్నారు.




కాప్రా మేజర్ న్యూస్.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం స్థానిక కార్పొరేటర్ స్వర్ణ శివమణి ఆధ్వర్యంలో కాప్రా డివిజన్ లో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరై కాప్రా లో ఉచిత మెడికల్ క్యాంపు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్యాస్ సిలిండర్ పై సబ్సిడీతోపాటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించారని ఆయన గుర్తు చేశారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొబారి నాగ సాషు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్, డైరెక్టర్ పూర్ణ యాదవ్, కాంగ్రెస్ నాయకులు తోటకూర శ్రీకాంత్, బాబురావు, మల్లా రెడ్డి, పవన్, రాకేష్, సాయి యాదవ్, నాగ, శ్రీధర్ రెడ్డి, సాబుద్దీన్, జగదీష్, సతీష్ యాదవ్, సంతోష్,సోమనాథ్, మచ్చ శ్రీకాంత్, జీవన్, కొబారి నాగరాజు,యువజన కాంగ్రెస్ నాయకుడు ప్రశాంత్, అరుణ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లా బకాయిదారులు ఓ.టి.ఎస్.ను పూర్తిగా సద్వినియోగం చేసుకుని పెండింగ్ బకాయిలు చెల్లించండి

## జి.ఎం. మహ్మద్ జన్ షరీఫ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జలమండలి డివిజన్-4లోగల అన్ని సెక్షన్ల పరిధిలో నల్లా బిల్లులు చెల్లించలేని బకాయిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 30వ తేదివరకు ఓ.టి.ఎస్.కింద మరో అవకాశం ఇచ్చిందని, ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని జల మండలి డివిజన్-4 జనరల్ మేనేజర్ మహ్మద్ జన్ షరీఫ్ కోరారు. శుక్రవారం మధ్యాహ్నం రెడ్‌హిల్స్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జి.ఎం. మహ్మద్ జన్ షరీఫ్ మాట్లాడుతూ అక్టోబర్ నెల చివరి రోజువరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఓ.టి.ఎస్.ద్వారా అక్టోబర్ నెలలో నల్లా బకాయిదారులనుంచి రూ.2.40కోట్లు వసూలు అయ్యావని ఆయన చెప్పారు. డివిజన్-4లో మొత్తం రూ.92కోట్లవరకు పెండింగ్ బకాయిలు ఉన్నాయని,వాటిలో కేవలం రూ.37కోట్లు ప్రభుత్వ శాఖలవని,మిగతా రూ.20కోట్లు డిస్ క నెక్ట్ అయిన వినియోగదారులవని,మరో రూ.35కోట్లు నాన్ గవర్నమెంట్‌కు సంబంధించిన నల్లా బిల్లులు పెండింగ్‌లో ఉన్న బకాయిలని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులకు నల్లా బకాయి పెండింగ్ బిల్లుల చెల్లింపు గురించి ప్రత్యేకంగా లేఖలు రాయడం జరిగిందని, ఆయా ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులనుంచి జలమండలికి త్వరగా పెండింగ్ బకాయిలు చెల్లించేందుకు ముందుకు వస్తుందని ఆయన అశాభావాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని,వన్ టైమ్ సెటిల్‌మెంట్ స్కీమ్‌ను నవంబర్ నెల 30వ తేదివరకు గడువును పెంచిందని, గడువులోగా నల్లా బిల్లు బకాయి ఉన్న వినియోగదారులందరు తప్పని సరిగ్గా గడువులోగా తమ పెండింగ్ బిల్లులను జలమండలికి చెల్లించాలని ఆయన కోరారు. ఓ.టి.ఎస్.స్కీమ్‌వల్ల వినియోగదారుల బిల్లులమీద వేసిన లేట్ ఫీజు,వడ్డీ,మీటర్ పెనాల్టీలను పూర్తిగా మినహాయించి, మిగతా డబ్బులను తీసుకుంటున్నట్లు,వినియోగదారులకు ఏదైనా సందేహాలు ఉంటే,తమ సంబంధిత సెక్షన్ కార్యాలయాలను సంప్రదించాలని జి.ఎం. మహ్మద్ జన్ షరీఫ్ తెలిపారు.

## సమగ్ర కులగుణ సర్వేకు ప్రజలు సహకరించాలి : చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వేలో భాగంగా పాపిరెడ్డి నగర్లో ఇంటింటికీ స్టికరింగ్ తో పాటు కుటుంబ సభ్యులకు సర్వే విధానాన్ని వివరిస్తున్న ఆర్ పి రాణి, స్వర్ణలతలతో కలిసి చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సర్వే నిర్వహించుటకు మీ ఇంటి వద్దకు వచ్చి సర్వే నిర్వహిస్తారు అన్నారు. సమగ్ర కులగణనకు అందరూ సహకరించవలసిందిగా కోరారు. కార్యక్రమంలో చెర్ల రామకృష్ణారెడ్డి, వంగూరి శరత్ రెడ్డి, వీరాస్వామి, భేతెల్లి ఎల్లా రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, విష్ణు, ప్రతాప్ రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇండస్ట్రీ అవార్డులు



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: రాష్ట్రంలోని వివిధ వర్గాలలో అత్యుత్తమ వ్యాపారాలు, పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించేవారిని గుర్తించాయి. తెలంగాణ ప్రభుత్వం గ్లోబల్ లింకర్ ప్లాట్‌ఫారమ్‌లో ఎస్ఎంఈల కోసం ఈ వార్షిక అవార్డులను నిర్వహించింది. డిఐసి సంగారెడ్డి తెలంగాణ రాష్ట్ర అవార్డులు 2023లో ఎకోసిస్టమ్ అవార్డు కింద ఉత్తమ జిల్లా పరిశ్రమల కేంద్రం (డిఐసి) విభాగంలో గర్వించదగిన విజేత. ఈ అపురూపమైన విజయానికి శాఖ గర్విస్తోంది. ఈ అవార్డును గెలుచుకోవడం కృషి, అంకితభావం
శ్రేష్ఠతకు నిబద్ధతకు నిదర్శనం. 2023-24 సంవత్సరానికి గాను సంగారెడ్డి జనరల్ మేనేజర్ డి.ప్రశాంత్ కుమార్ గౌరవ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు చేతుల మీదుగా పరిశ్రమలు, ఐటీ, తెలంగాణ ప్రభుత్వం %ద% పరిశ్రమలు, వాణిజ్య శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ఐఏఎస్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

## తెలంగాణ పునర్నిర్మాణ సాధకుడు సీఎం రేవంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ పునర్నిర్మాణ సాధకుడు సీఎం రేవంత్ రెడ్డి అని, ఆయన ఎల్లప్పుడూ పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కొరకే ఆలోచిస్తున్నారని కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు, కాంగ్రెస్ మహిళ కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా 75వ బిఎస్‌జీ ఆవిర్భావ దినోత్సవం



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 75వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను గురువారం సికింద్రాబాద్ సర్దార్ పటేల్ రోడ్డులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కౌట్, గైడ్ విద్యార్థులకు మార్చ్ పాస్ట్, డ్రాయింగ్, హండిక్రాఫ్ట్స్, క్విజ్, వకృత్వ పోటీలు నిర్వహించగా ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందిన వివిధ పాఠశాలల స్కౌట్, గైడ్ విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసారు. స్కౌట్స్, గైడ్స్ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను రంజింప చేశాయి. ఈ సందర్భంగా మెహర్నోష్ బటేనా స్కౌటింగ్ లో 30 సంవత్సరాలు, గైడింగ్ లో 24 సంవత్సరాల పాటు తమ సేవలను అందించిన ప్రేమలతను ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్కౌట్స్ జిల్లా కమిషనర్, డిప్యూటీ ఈవో శ్రీధర్ మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన తనకు ఈ స్కార్ఫ్ చిన్ననాటి స్కౌట్ రోజులను గుర్తు చేశాయన్నారు. స్కౌట్స్, గైడ్స్ ను సోషల్ సోల్జర్స్ గా అభివర్ణించారు.కార్యక్రమంలో జిల్లా చీఫ్ కమిషనర్ కేవి దేవదత్, అధ్యక్షుడు డి.మాధవ రావు, కార్యదర్శి రమేష్ చందర్, కోశాధికారి రాజ శేఖర్ రెడ్డి, జిల్లా కమీషనర్ స్కౌట్స్ (అడల్ట్ రెసోర్స్) కమీషనర్ ఎం.హెచ్. బటేనా, జిల్లా కమీషనర్ గైడ్స్ వరలక్ష్మీ (అడల్ట్ రెసోర్స్) సహ కార్యదర్శి రీటా ల్యాకే, ట్రైనింగ్ కమిషనర్ విజయ భాస్కర్, గైడ్స్ ట్రైనింగ్ కమిషనర్ ఇందుమతి, స్కౌట్స్ ఆర్గనైజింగ్ కమిషనర్ గౌరీనాద్, గైడ్స్ ఆర్గనైజింగ్ కమిషనర్ సంగీత పాండే, రోవర్స్ కమిషనర్ విష్ణు ప్రసాద్ ల తో పాటు పలువురు స్కౌట్ మాస్టర్లు, గైడ్ క్యాప్టెన్లు, పలు స్కూల్స్ స్కౌట్స్, గైడ్స్ పాల్గొన్నారు.

## త్వరగా నాలా కల్వర్ట్ పనులు పూర్తి చేయాలి

### కార్పొరేటర్ శ్రవణ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ లో దాదాపు 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న నాలా కల్వర్ట్ నిర్మాణ పనులు ప్రారంభమైనాయి. ఈ పనులను శుక్రవారం డివిజన్ కార్పొరేటర్ వి.శ్రవణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజల ఇబ్బందులు గుర్తించి సాధ్యమైనంత త్వరగా ఈ పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఈ పనులు చేపట్టేప్పుడు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన కాంట్రాక్టర్ కు సూచించారు. గత కొన్ని సంవత్సరాలుగా వర్షం పడినప్పుడు ఇళ్లలోకి నీళ్లు వస్తుండేవన్నారు. ఈ పనులు పూర్తయితే వరదనీటి సమస్య శాశ్వతంగా దూరమ వుతుందని అన్నారు. ప్రజల సహకారంతో అనేక అభివృద్ధి పనులు చేయడానికి తాను సిద్దమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ విజయ్ కుమార్, శ్రీకాంత్,సుబ్బారావు, శంకర్, సులోచన, మధు తదితరులు పాల్గొన్నారు.

## అల్లాపూర్‌లో సిఎం రేంత్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు



అల్లాపేర్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మ దిన వేడుకలు అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్‌లోని గాంధీ విగ్రహం వద్ద మొయినుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం పాల్గొని కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏఎంసి డైరెక్టర్ జమీర్, అల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా యాదవ్, విట్టల్ రెడ్డి, సుంకన్న, మస్తాన్ రెడ్డి, కనకయ్య, భారతమ్మ, యూత్ కాంగ్రెస్ నాయకులు పల్లపు వేణు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి ఆరు గ్యారెంటీలు అందేలా కృషి చేస్తున్నా సీఎం రేవంత్ రెడ్డి : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు నిరంతరం కృషి చేస్తున్న ఏకైక సీఎం రేవంత్ రెడ్డ అని, ప్రతి పేదవాడికి ఆరు గ్యారెంటీలు అందేలా అయన కృషి చేస్తున్నారన్నారని పేర్కొన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లోని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి శ్రీశైలం గౌడ్ కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగు నూరి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ టి లక్ష్మారెడ్డి, ఓరుగంటి కృష్ణ గౌడ్, మోతె శ్రీనివాస్ యాదవ్, బండి శ్రీనివాస్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, గుమస్తా మధుసూదన్, తోకల శ్రీను, లాల్ మహమ్మద్, షాకీర్, చోటు, తోఫిక్, అరుణ్ కుమార్, శంకర్, రమేష్ మంజూల్కర్, ,కిషోరి, దేవి, రవి గుప్తా, రామిరెడ్డి, రంగనాథ్, వెంకటేశ్వర్ రెడ్డి, నరేందర్ గౌతమ్ రాయ్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలధారణ.. ఆధ్యాత్మికం, ఆరోగ్యదాయకం : మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కోర్కెలు తీర్చే స్వామి మణికంఠుడు.. అయ్యప్పని భక్తితో తలిస్తే సమస్యల గండాలను దాటిస్తాడని భక్తుల నమ్మకం. 41 రోజుల పాటు అయ్యప్ప దీక్ష కఠోర నియమాలతో కూడుకున్నప్పటికీ, దాని వల్ల మానసిక ఆనందం, ఆత్మ పరిశీలన శక్తి, అపూర్వమైన ఆధ్యాత్మిక ఆనందం లభిస్తుందని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాచుపల్లి భైరుని చెరువు వద్ద శివాలయంలో కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ ఆద్వర్యంలో నిర్వహించే అయ్యప్ప మాలధారణ స్వాముల నిత్య అన్నదాన కార్యక్రమంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంగయ్య చౌదరీ, సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, స్వాములు ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విజయారెడ్డి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు






జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఖైరతాబాద్ డివిజన్ లోనీ అడ్వకేట్ కాలనీ, బిస్తీవాడ, ఏసీ గాడ్స్ లో గల తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్లో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొని తదుపరి విద్యార్థులకు వాటర్ బాటిల్స్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత రెడ్డి జన్మదిన వేడుకలు

## వేడుకల్లో భాగంగా మున్సిపల్ మహిళా కార్మికులకు చీరలను పంపిణీ చేసిన మైనంపల్లి






ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ లో ముఖ్యమంత్రి రేవంత రెడ్డి జన్మ దిన వేడుకలను మల్కాజ్గిరి మాజీ శాసన సభ్యులు మైనం పల్లి హన్మంతా రావు, కాంగ్రెస్ ఇంచార్జ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను శుక్రవారం స్థానిక జి. హెచ్. ఎమ్. సి. అక్వాల్ కార్యాలయ ఆవరణలో మైనం పల్లి కేక్ కట్ చేసి కేక్ కట్ చేసి అందరికి మిఠాయిలను పంచారు. కాసర్యక్రమంలో జి. హెచ్. ఎమ్. సి. మహిళా కార్మికులకు ఆయన చీరలను పంపిణి చేశారు. అనంతరం మైనం పల్లి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలనను కొనసాగిస్తు న్నారు. గత ప్రభుత్వం పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించడం జరిగిందని, అన్ని రంగాలను నిర్వీర్యం చేసిందని అన్నారు. గ్రామ పంచాయితీలకు నిధులను మంజూరి ఇవ్వక పోగా, సర్పంచులు గ్రామాభివృాఎదఫికోసం లక్షల రూపాయాలను అప్పులు చేసి పనులను పూర్తి చేశారని, పదిసంవత్సరాల కాలంలో వారికి ఇవ్వవలసిన బిల్లులను ఇవ్వక, అనేక మంది సర్పంచుల ఆత్మ హాత్యలకు కారణ మయ్యారు. వారు చేసిన నిరంకుశ, పాలనలో విసిగిపోయిన ప్రజలు వారి ని కాదని కాంగ్రెస్ గెలిపించారన్నారు. దానితో మతి భ్రమించిన బి. ఆర్. ఎస్. నేతలు సర్పంచుల పెండింగ్ బిల్లులను చెల్లించాలంటూ ధర్నాకు దిగడం హాస్యాస్పదంగా ఉందని ఏద్దేవ చేశారు. వారి పాలనలో సర్పంచుల బిల్లులు ఎందుకు పెండింగులో ఉన్నాయో ప్రజలకు తెలిపాలన్నారు.. ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీలను ఒక్కటొక్కటిగా అమలు చేస్తూ పార దర్శకంగా పాలన చేస్తున్నారన్నారని కొనియాడారు.. తనకంటూ ఒక ఎజెండా ను రూపొందించుకొని సాహసోపేతమైన నిర్ణయాల తో ముందుకు సాగుతున్నారన్నారు. అనుమతులు లేకుండా




అక్రమంగా చెరువులను చేరపట్టి భూకబ్జాలకు పాల్పడ్డ వారి భరతం పట్టేందుకు హైడ్రా ను ఏర్పాటు చేసి చెరువులు, ప్రభుత్వ భూములను ఖాబ్జా చేసిన నాయకులకు రేవంత రెడ్డి తీసుకున్న నిర్ణయాలు అక్రమార్కులకు కంటిమీద కునుకు పట్టకుండా చేస్తున్నదని అన్నారు.. ఖాజానా ను ఖాళీ చేసి, ప్రజలపై అప్పుల భారాన్ని మోపినా, ధైర్యంగా పరిపాలనను కోన సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్,,సురేందర్ రెడ్డి, లక్ష్మి కాంత్ రెడ్డి,రాజ్ సింహాలు రెడ్డి, కొండల్ రెడ్డి, సూర్యకిరణ్, భీమ్ రావు, కవిత, జి. హెచ్. ఎమ్. సి. అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. 135, డివిజన్ లో ఇందిరానగర్ ఇందిరాగాంధీ విగ్రహం, మెయిన్ రోడ్ వద్ద కాంటెస్టెడ్ కార్పొరేటర్ తమ్మల్ల సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుకు లు ముఖ్యమంత్రి రేవంతరెడ్డి జన్మదిన వేడుకల్లో భాసగంగా కేక్ కట్ చేసి మిఠాయిలను పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఓ. బి. సి. నాయకులు చిత్రాల సంతోష్ సాగర్, సీనియర్ నాయకులు సాయి కుమార్, సుధాకర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, సుదేశ్ కుమార్, రాజ్ కుమార్, పాషాబాయ్, ఉదయ్, ప్రదీప్, రాము, విష్ణు, సింగ్, సత్యం, అంజాద్ భాయ్, సద్దాం, రోస్, సుభాష్, తదితరులు పాల్గొన్నారు. మాజీ ఎమ్. ఎల్. మైనం పల్లి నాశయకత్వంలో ముఖ్య మంత్రి రేవంత రెడ్డి,జన్మ దిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో కేక్ కట్ చేసి మిటాయిలను పంచుకున్నారు. కార్యక్రమం లో సీనియర్ నాయకులు కృాఎష్ణ గౌడ్,ఏ. బ్లాక్ అధ్యక్షులు నిమ్మ సంతోష్ రెడ్డి , ఆధ్వర్యంలో నిర్వహించగా శివకుమార్, రాజేందర్, శేఖర్, రమేష్, సంజీవ రావు, బాలు ఊరు, వెంకట్రావు, నరేష్, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంతో ఇంటింటా వెలుగు నింపడానికి సీఎం రేవంత్ రెడ్డి నిర్విరామ కృషి




నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఇందిరమ్మ రాజ్యంతో ఇంటింటా వెలుగు నింపడానికి నిర్విరామ కృాఎషి చేస్తున్న ప్రజా నాయకురని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి, కార్యకర్తల్లో ధైర్యాన్ని నింపి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కిందని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రజా నాయకుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వారి నివాసం వద్ద కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి రేవంత్ రెడ్డికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆగం పాండు ముదిరాజ్, చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, ఆవుల పావని జగన్ యాదవ్, రాజేశ్వరీ చౌదరీ, ఆవుల ప్రసన్న జగదీష్ యాదవ్, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేశ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ, ఆవుల జగదీష్ యాదవ్, నాగరాజ్ యాదవ్, తలారి సాయి ముదిరాజ్, సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి, సురేంద్ర కుమార్ యాదవ్, భాస్కర్ రెడ్డి, మధుకర్ రెడ్డి, 12వ డివిజన్ సీనియర్ నాయకులు, కార్పొరేషన్ ఆయా డివిజన్ సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పూడూరు వివాహ వేడుకల్లో మాజీ మంత్రి మల్లారెడ్డి, మాజీ మేయర్



జవహర్ నగర్, మేజర్న్యూస్ః జవహర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పూడురు చందర్ కుమార్తె వివాహనికి మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హజరై నూతన దంపతులను ఆశీర్విదించారు. శుక్రవారం పూడురు చందర్ కుమార్తె అపూర్వ-సాయి రాంల వివాహం సాకేత్‌లోని వొర్ల కన్వేన్షన్ హాలులో వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే వెంట మాజీ మేయర్ మేకల కావ్య, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు భాషవోని కొండల్‌ముదిరాజ్, కార్పొరేటర్ ఆలూరి సంగీతరాజశేఖర్, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



## చిలుక మధు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

- ప్రత్యేక కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫోటోకి క్షీరాభిషేకం



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధు సూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ పాలక వర్గం సభ్యులు ప్రత్యేక కేక్ కట్ చేసి మహిళలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చిలుక మధు సూదన్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల పాలిట నవ వైతాళికుడు మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రైతు రుణ మాఫి చేసి రైతు పక్షపాతిగా నిలిచిన రైతు బాంధవుడు అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల కోసం తపించే మనిషిగా ప్రజా అభివృద్దే ద్యేయంగా ముందుకు సాగుతున్న గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని పేర్కొన్నారు.

## ‘సమగ్ర కులగణను విజయవంతం చేయండి’

**జాజుల శ్రీనివాస్‌గౌడ్ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు**

**సమగ్ర కులగణన చైతన్య గీతం ఆవిష్కరణ**



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ ః రవీంద్రభారతిలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ కులగణనపై రూపొందించబడిన సీడీని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులగణనపై ప్రభుత్వం విస్తృత ప్రచారం చేయాలని, టోల్‌ఫ్రీనెంబర్ పెట్టాలని, నిష్ణాతులనైన రిటైర్ట్ ఐఏఎస్,ఐపీఎస్ ఇతర పాలనాధికారులతో ఒక సలహాసంఘాన్ని ఏర్పాటుచేయాలని కోరారు. ప్రతిపక్షలు కులగణను సహకరించాలని కోరారు. అన్నిపార్టీలు స్వచ్ఛంధంగా కులగణను సహకరించాలని తెలిపారు. కులగణన ఓ యజ్ఞం అన్నారు.సమగ్రకులగణన సర్వే ప్రారంభమైందని అన్నారు. బీసీ కులాల్లో చైతన్యం కోసం కులగణనపై పాటను రూపొందించి ప్రచారం కోసం రూపొందించామన్నారు.కులగణను వ్యతిరేకించే పార్టీలు ప్రభావంతో కులగణన పట్ల ప్రజల్లో అపోహలు కలుగుతున్నాయన్నారు. సామాజిక రాజకీయ ఆర్థిక స్థితిగతుల సమగ్ర కులగణను మనం స్వాతగతించాలని జాజుల కోరారు. బీఆర్ఎస్, బీజేపీ తమ విధానపరమైన నిర్ణయాలను ప్రకటించక పోవడం స్పందించకపోవడం, రాజకీయ నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమని అన్నారు.ప్రజాస్వామ్యయుతమైన కులగణను వ్యతిరేకించవద్దు అన్నారు.సంక్షేమ పథకాలకు ,కులగణనకు సంబంధం లేదని ప్రభుత్వం స్పష్టంగా ఈ విషయాన్ని తేల్చిచెప్పిందన్నారు.సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జిమెంట్లకు అనుగుణంగానే ఈ సమగ్రకులగణన సాగుతుందని జాజుల పేర్కొన్నారు..బీజేపీకి చిత్తశుద్ధి వుంటే జాతీయ స్థాయిలో కులగణన చేయాలని సూచించారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ కులగణకు వ్యతిరేకంగా మాట్లాడటం సరికాదని, భవిష్యత్తుల్లో పద్మారావు గౌడ్ బీసీ రిజర్వేషన్‌పై రాజకీయ వాటా కోరవద్దని అన్నారు.బీసీలు 60శాతం వున్నారని తేలితే రాజకీయ వాటా అడుగుతారనే భయంతోనే కులగణను కొన్నిపార్టీలు వ్యతిరేకిస్తున్నాయని జాజుల ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పలు బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు.బీసీనేతలు మల్లికార్జున యాదవ్, పానుగంటి విజయ్, వెంకటేశ్, తారకేశ్వరి, సమతాయాదవ్, గౌతమి, సుజాత, బీనాదేవి,ఆకుల రేణుక, సాయి,శ్రీకాంత్ .తదితరులు పాల్గొన్నారు.కోడారి శ్రీను పాటను రచించారు. గడ్డం సంతోశ్ ,పునిత పాటనుగానం చేసారు. అఖిలేష్ గోగు సంగీతం అందించారు. జనగాం రవీందర్ గౌడ్ ఈ సీడీని సమర్పించారు.

# ప్రజాపాలనతో ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి : డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి, కార్యకర్తల్లో ధైర్యాన్ని నింపి, గత అధికార పార్టీ అరాచకాలపై పోరాటం చేసి, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత రేవంత్ రెడ్డి అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు.

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ గాయత్రి నగర్ లోని గాంధీ విగ్రహం వద్ద డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, మూసాపేట్ డివిజన్ లో మున్సిపల్ ఆఫీస్ వద్ద ఓబీసీ సెల్ చైర్మన్ తూము సంతోష్ పటేల్, బాలాజీ నగర్ డివిజన్ లోని విజయ దుర్గ టిఫిన్ సెంటర్ వద్ద డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, ముస్కిపేటలో యూత్ కాంగ్రెస్ నాయకులు కలికోట శంకర్, బేగంపేట డివిజన్ లోని శ్యామ్ లాల్ బిల్డింగ్స్ ప్రభుత్వ ప్రాధమికోన్నత పాఠశాలలో కాంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలకి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి, పండ్లు, పరిశుద్ధ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచాలని, ఆయన పరిపాలనతో హైదరాబాద్ అభివృద్ధి ప్రగతి పథంలో వెళ్లాలని కోరుకుంటున్నానని అన్నారు. బడుగు, బలహీనవర్గాల అభివద్దే ధ్యేయంగా నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసం తపిస్తున్న అపర భగీరదుడని, ప్రజాపాలనతో ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్న ఘనత రేవంత్ రెడ్డి అని అన్నారు. అదేవిధంగా మారుమూల పల్లెలో మొదలైన ఆయన పయనం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పీఠం వరకు అసాధ్యాలను సుసాధ్యం చేసుకుంటూ వచ్చిన పయనం మాకు ఆదర్శం కావాలని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంతో ఇంటింటా వెలుగు నింపడానికి నిర్విరామ కృషి చేస్తున్న ప్రజా నాయకుడని, పదేళ్ల రాచరికపు పాలనలో బందీ అయిన తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగించి, ఒంటి చేతితో అధికారం సాధించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, ఏఎంసి డైరెక్టర్ జమీర్, మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, అల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా యాదవ్, తూము సంతోష్ పటేల్, ఎన్ఎస్ యూఐ సునీల్ యాదవ్, చున్ను పాషా, ఐఎన్టియూసి అధ్యక్షులు నర్సింహా యాదవ్, కర్రెమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్, గూడెపు నాగరాజు, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు భారతమ్మ, మారుతీ, స్వరూప గౌడ్, జహంగీర్, కలికోట శంకర్, కలికోట బాలరాజు, పవన్, జిబిన్, విట్టల్ రెడ్డి, సుంకన్న, మస్తాన్ రెడ్డి, కనకయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు పల్లపు వేణు, రాకేష్, జహంగీర్, యాదగిరి, జాన్, దయానంద్, మోహన్, బబ్బులు, చంద్రకళ, జ్యోతి, లడ్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డివిజన్ సమస్యలపై జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కు వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ పగడాల శిరీష బాబురావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి జోనల్ కమీషనర్ అపూర్వ చౌహన్(ఐఏఎస్) ను బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు కలిసి బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని శివ శక్తీ నగర్ లో స్ట్రాం వాటర్ డ్రైన్ కుంగిపోయిన స్థితిలో ఉండడంతో కాలనీ లోకి వచ్చే వరద నీటి స్తబద్ధతను నివారించేందుకు తక్షణమే తుఫాను నీటి కాలువను వేయాలని, మున్సిపల్ ఆఫీసు ఈస్ట్ గేట్ నుంచి శ్రీహరి నగర్ వసుంధర హాస్పిటల్ వరకు దెబ్బతిన్న సీసీ రోడ్ వేయుటకు నిధులు కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్ , భాస్కర్ రావు, సుశీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కులగణన సర్వే లో 'కురుమ' అనే నమోదు చేసుకోవాలి: జోగు శ్రీనివాస్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర కులగణన సర్వే కు అధికారులు మీ ఇంటికి వచ్చినప్పుడు కురమ కులస్తులు తప్పని సరిగా కురుమ కులం అని నమోదు చేయించాలని బీసీ కులాల ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి, బీఆర్ఎస్ మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్యక్షుడు జోగు శ్రీనివాస్ సూచించారు. ఫారంలోని కాలం నెంబరు 6 లో బీసీ– బీ కురుమ సామాజిక వర్గం కోడ్ 3 అని రాయించాలని కోరారు. మీరు కురువ, మాదాసి కురువ, మాదారి కురువ అయితే ఎస్సీ కోడ్ 1 అని చెప్పాలని సూచించారు. సర్వే కాలం నెంబరు 7 లో కులం పేరు, కురుమ బీసీ– బీ కోడ్ 67 అని చెప్పాలన్నారు. మన కురుమ కులానికి ఏ ఉప కులం లేదని తెలిపారు. కురుమ కులస్తులు ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా మీ ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్లుకు సహకరించి కురుమ కులమని వివరాలు అందచేయాలని కోరారు. ఈ సర్వే ద్వారా వచ్చే కులగణనతో రాష్ట్రంలో ఉన్న కురుమల బలమైన శక్తి, ఐక్యత ఏంటో తెలుస్తుందన్నారు. సమగ్ర కుల నమోదుతో మనకు, భవిష్యత్ తరాల వారికి మేలు చేసిన వారమవుతామని జోగు శ్రీనివాస్ తెలిపారు

## ఘనంగా సీనియర్ నాయకులు గొట్టిముక్కల పద్మారావు జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు, సినీ నిర్మాత గొట్టిముక్కల పద్మారావు జన్మదిన వేడుకలు శుక్రవారం కూకట్ పల్లిలోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పద్మారావు నివాసానికి తరలివచ్చి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పలువురు కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జి పి ఆర్ యువసేన నాయకులు అంబటి రాంబాబు, బాణాల శంకర్, అఖిల్, మేకల రమేష్, జగన్, షహనూర్, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భాషి పాక యాదగిరి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు వివేకానంద నగర్ డివిజన్ జగద్గిరిగుట్ట ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాషిపాక యాదగిరి గారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా భాషీ పాక యాదగిరి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివేకానంద నగర్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ భాషిపాక నాగమణి యాదగిరి, దొరపల్లి పరుషరాములు, డాన్ వెంకట్, నాగుల, మల్లేష్, షేక్ హయత్, సంతోష్ రెడ్డి, దయాకర్ రెడ్డి, బి. యాదగిరి, చంద్రమోహన్, శాంతమ్మ, సంగి విజయ, అంజలి, భాగ్యలక్ష్మి, బొల్లాం యాకయ్య, చంద్ర సాగర్, యూసుఫ్, ఎన్ఎస్ యుఐ నాయకులు సామ్, దుర్గ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వం నమోదుకు ప్రజల నుంచి విశేష ఆదరణ వినోద్ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ నందు సెప్టెంబర్ 1వ తేదీ నుంచి తలపెట్టిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని 22500 సభ్యత్వలతో విజయవంతం చేస్తున్నారని డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ తెలిపారు. బుశుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ మాధవరం కాంతారావు సూచన మేరకు డివిజన్ పరిధిలోని ఖైత్లాపూర్ నందు చేపట్టిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి సభ్యత్వ నమోదుకు ప్రజల నుండి ఆదరణ లభిస్తోంది అని అన్నారు. దేశానికి బిజెపి అందిస్తున్న సుపరిపాలన అందుతున్న కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలే కారణమని అన్నారు. బీజేపీలో సభ్యునిగా చేరడం ప్రతి ఒక్కరికి గౌరవమన్నారు, యువతను అత్యధికంగా సభ్యత్వంలో భాగస్వామ్యం చేశామన్నారు. సభ్యత్వ నమోదులో డివిజన్ మొదటి స్థానంలో నిలుస్తుందన్న నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సత్యనారాయణ, సాయి, జగదీష్, వెంకట్, ధనుంజయ్, మోహన్, వెంకటేష్, గోపి, సన్నీ, సూరిబాబు, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మూసాపేట్‌లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చున్ను పాషా ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చున్ను పాషా రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా భారీ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన వేడుకల్లో ఎండి నయుం, జి రఘు, మల్లేష్, నరసింహ యాదవ్, హుస్సేన్ , నవాజ్, సల్మాన్, జాకీర్, సచ్చిన్, ముస్తఫా, కాజా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి మాజీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి కార్యాలయం వద్ద కేకును కట్ చేశారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్. భగవంతు రెడ్డి , పి ధర్మారావు, జి.శ్రీనివాస్ రెడ్డి , జి.బి. కన్నారావు, యాదగిరి మేస్త్రి, వనం.అంజనేయులు, పి.శంకర్ రెడ్డి, బి .ఎల్లారెడ్డి, సుదర్శన్ పద్మశాలి, సత్యనారాయణ ,జె.శంకర్ రెడ్డి , సుధాకర్ రెడ్డి, జగనలక్ష్మక్క, సులోచన, లావణ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.



# సీఎం ఆర్ఎఫ్ చెక్కు అందజేత

హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ కు చెందిన గడ్డం వెంకటేశ్వర్లు కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ప్రైవేట్‌ఆస్పత్రిలో చికిత్స చేసుకున్నాడు. ఆర్థిక సాయం కోసం ముఖ్య మంత్రి సహాయ నిధికి అర్జీ పెట్టుకున్నాడు. దీంతో ఆయనకు మంజూరైన చెక్కును శుక్రవారం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ అందజేశారు. కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ గౌడ్, శ్రీనివాస ముదిరాజ్ పాల్గొన్నారు.



జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నర్సింహా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు ఆయనకు పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజశారు.


# దేశంలో 25% మందికి వెరికోస్ వెయిన్స్ సమస్యలు

## • నగరంలో ఇండియన్ వెయిన్ కాంగ్రెస్ • ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి అత్యాధునిక చికిత్సా విధానాలు • జాతీయ, అంతర్జాతీయ వైద్య నిపుణుల వెల్లడి




హైదరాబాద్, మేజర్ న్యూస్ : మన దేశంలో దాదావు 25% మంది ప్రజలు వెరికోస్ వెయిన్స్ సమస్యతో బాధపడుతున్నారని,వీళ్లలో చాలా మందికి శస్త్రచికిత్సలు అవసరం లేకుండానే నయం చేయొచ్చని జాతీయ,అంతర్జాతీయ వైద్య నిపుణులు తెలిపారు.ప్రస్తుతం అనేక అత్యాధునిక చికిత్సా విధానాలు అందుబాటులోకి వచ్చాయని, వాటిని అందివుచ్చుకుని దేశంలో ఏ మారుమూల ప్రాంతంలోనైనా అద్భుతమైన చికిత్సలు చేయొచ్చని వివరించారు. నగరంలోని అవిస్ ఆస్పత్రి ఆధ్వర్యంలో హైదరాబాద్లోని మాదాపూర్లో గల డిస్ట్రిక్ట్ 150 కాన్ఫరెన్స్ హాల్లో జాతీయ స్థాయిలో ఇండియన్ వెయిన్ కాంగ్రెస్ 2024ను శుక్రవారం నిర్వహించారు. దీనికి అవిస్ ఆస్పత్రి వ్యవస్థాపకుడు, ప్రముఖ వాస్క్యులర్ ఇంటర్వెన్షనల్ నిపుణుడు డాక్టర్ రాజా వి. కొప్పాల నేతృాఎత్వం వహించారు. దేశంలోని పలు రాష్ట్రాల నుంచి 100 మంది వరకు వైద్య నిపుణులు దీనికి ప్రత్యక్షంగా హాజరయ్యారు. బ్రెజిల్ నుంచి కొందరు నిపుణులు ఆన్లైన్లో హాజరై తమ అభిప్రాయాలు, అనుభవాలను పంచుకున్నారు. ముఖ్యంగా వెరికోస్ వెయిన్స్ సమస్యను శస్త్రచికిత్సలు అవసరం లేకుండా లేజర్ల ద్వారా,ఇతర మార్గాల్లో నయం చేయడం ఎలాగన్న అంశంపై ఇందులో విస్తృాఎతంగా చర్చించారు. అవిస్ ఆస్పత్రిలో గత ఎనిమిదేళ్లుగా ఇప్పటికి దాదావు 40 వేల మందికి పైగా రోగులకు శస్త్రచికిత్స అవసరం లేకుండా నయం చేశామని, ఈ రంగంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం చాలా ముఖ్యమని డాక్టర్ రాజా వి. కొప్పాల అన్నారు. అంతర్జాతీయంగా పేరున్న డాక్టర్ రోడగ్రో గోమ్స్ డీ ఒలీవియెరా, డాక్టర్ రాజేష్ వాసు, డాక్టర్ ఫెర్రనాండో ట్రెస్ సిల్వేరియా లాంటి వాస్క్యులర్,ఇంటర్వెన్షనల్ రేడియాలజీ నిపుణులు ఈ సదస్సుకు హాజరై.. అంతర్జాతీయం గా ఈ రంగంలో వస్తున్న పలు మార్పులు, చికిత్సా విధానాలు, ఎదురవుతున్న సవాళ్ల గురించి సుదీర్ఘంగా చర్చించారు. వీరితో పాటు వాస్క్యులర్ సర్జరీ,ప్లాస్టిక్ సర్జరీ నిపుణులు కూడా పాల్గొన్నారు. కొన్ని సందర్భాల్లో శస్త్రచికిత్సలు అవసరం లేదని, అయితే కొన్నిసార్లు తప్పనిసరిగా శస్త్రచికిత్స చేయాల్సి ఉంటుందన్నారు.దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి వచ్చిన వాస్క్యులర్ సర్జన్లు, ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్టులు ఈ రెండు రోజుల సదస్సులో పాల్గొని,ఏయే రకాల సమస్యల కు ఎలాంటి చికిత్సలు ప్రభావవంతంగా ఉంటాయో తెలిపారు. సంక్లిష్టమైన కేసుల విషయం లో ఎప్పుడు ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్న విషయాన్ని సీనియర్ వైద్యులు వివరించారు. వెరికోస్ వెయిన్స్ విషయంలో అద్భుతమైన పరిశోధనలు జరుగుతున్నాయని, వాటి వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ద్వారా విజ్ఞాన సముపార్జన చేయాలని సూచించారు. అగ్రశ్రేణి వాస్క్యులర్ నిపుణులందరూ హైదరాబాద్ వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనడం,అన్ని ప్రాంతాల వైద్యులకు ఈ సమస్యలు, వాటి చికిత్సా విధానాలపై అవగాహన కల్పించడం ఎంతో మంచి విషయమని అవిస్ ఆస్పత్రి వ్యవస్థాపకుడు డాక్టర్ రాజా వి. కొప్పాల తెలిపారు.ఇది కేవలం సమాచారాన్ని పంచుకోవడానికి మాత్రమే కాదని, భారతదేశంలో భవిష్యత్తు వైద్యవిధానాలనే మార్చేందుకు ఒక అద్భుత అవకాశమని అన్నారు. శస్త్రచికిత్సలు అవసరం లేకుండా నయం చేసే విధానాలు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్న నేపథ్యంలో మన దేశంలోని వివిధ ప్రాంతాల వైద్యులు వీటి గురించి తెలుసుకుని, తమ ప్రాక్టీసులో అమలుచేసే అవకాశం ఉందని తెలిపారు. దాంతోపాటు..లేజర్ సహా ఈ రంగంలో ఉపయుక్తంగా ఉండే పలు పరికరాలను ఉత్పత్తి చేసే మెడ్ట్రానిక్ తదితర పలు కంపెనీల జాతీయ స్థాయి ప్రతినిధులు కూడా హాజరై,తమ పరికరాలు ఏయే విభాగాల్లో ఎలా ఉపయోగపడతాయో వివరించారు.

## కాన్ఫడరేషన్ ఆఫ్ దళిత్, ఓబీసీ, మైనార్టీస్, ఆదివాసీ ఆర్గనైజేషన్స్ జాతీయ వైస్ చైర్మన్‌గా సయ్యద్ ఇస్మాయిల్



జుబ్లీహిల్స్ , మేజర్ న్యూస్: కాన్ఫడరేషన్ ఆఫ్ దళిత్, ఓబీసీ, మైనార్టీస్, ఆదివాసీ ఆర్గనైజేషన్స్ జాతీయ వైస్ చైర్మన్ గా సయ్యద్ ఇస్మాయిల్ నియమితులయ్యారు. ఇస్మాయిల్ ను వైస్ ఛైర్మన్ గా నియమిస్తూ కాన్ఫడరేషన్ జాతీయ ఛైర్మన్, మాజీ ఎంపీ డాక్టర్ ఉదిత్ రాజ్ నియామక పత్రాన్ని అందజేశారు. రాజ్యాంగ పరిరక్షణ, 50 శాతం రిజర్వేషన్ల పరిమితి తొలగింపు, కులగణన, వక్ఫ్ బోర్డులో కేంద్ర ప్రభుత్వ అనవసర జోక్యం, ఉన్నత న్యాయస్థానాల్లో రిజర్వేషన్లు, భూమి లేని పేదలకు భూమి, సమాన విద్యా, మత స్వేచ్ఛ, ప్రభుత్వ నిధులతో నడిచే సంస్థల్లో రిజర్వేషన్ల అమలు, రైతులకు కనీస మద్దతు ధర, ఆదివాసీలకు మంచి నీటి సౌకర్యం, భూమి, వసతుల కల్పన, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం, బ్యాలెట్ పత్రాల ద్వారా ఎన్నికలు వంటి అంశాలపై ఈ కాన్ఫడరేషన్ పోరాడుతుంది. ఈ కాన్ఫడరేషన్ లో పలు దళిత ఓబీసీ మైనార్టీ, ఆదివాసీ సంఘాలు ఉన్నాయి. తెలంగాణ కు చెందిన సయ్యద్ ఇస్మాయిల్ విద్యార్థి దశ నుంచే పలు ఉద్యమాల్లో పాల్గొన్నారు. అంబేద్కర్ భావజాలంతో అణగారిన వర్గాలకు అండగా ఉంటూ...వారి హక్కుల కోసం పోరాడే సంస్థల్లో భాగస్వాములుగా ఉంటున్నారు. తెలంగాణ ఉద్యమంలో కోదాడ నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర నిర్వహించారు. గతంలో పలు మీడియా సంస్థల్లో జర్నలిస్టుగా పనిచేశారు. ఐజేయూ జాతీయ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గా కూడా సేవలు అందించారు. మాజీ ఎంపీ కాన్ఫడరేషన్ ఛైర్మన్ ఉదిత్ రాజ్..తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవిని అప్పగించారని ఆయన నమ్మకాన్ని వమ్ముచేయకుండా కాన్ఫడరేషన్ లక్ష్యం కోసం జాతీయ స్థాయిలో పనిచేస్తానని తెలిపారు.

# మూడు రోజుల 45వ జాతీయ సదస్సు ప్రారంభం

## బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్,రీసెర్చి ఇన్స్టిట్యూట్, అసోసియేషన్ ఆఫ్ మెడికల్ ఫిజిసిస్టు ఆఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వహణ



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్స్టిట్యూట్ మరియు అసోసియేషన్ ఆఫ్ మెడికల్ ఫిజిసిస్టు ఆఫ్ ఇండియా వారు సంయుక్తంగా 45 వ జాతీయ సదస్సును హైదరాబాదులో నిర్వహిస్తున్నారు. 8 నవంబర్ నుండి 10 నవంబర్ వరకూ మూడు రోజుల పాటూ నిర్వహించబడే ఈ జాతీయ సదస్సును మానవుని ఆరోగ్యంపై మెడికల్ పిజిక్స్ పై పరిశోధనలు ఎలాంటి ప్రభావం చూపాయనే భూమికతో నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా రేడియేషన్ థెరపీ సందర్భంగా ఇచ్చే రేడియేషన్ ప్రతి మానవునికే ప్రత్యేకమైన జన్యు నిర్మాణంపై ఎలాంటి ప్రభావం చూపనుందనే విషయంపై దేశం నలుమూలల నుండే కాకుండా పలు దేశాల నుండి వచ్చిన వైద్య నిపుణులు చర్చించనున్నారు. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన ఈ సదస్సును నేటి మధ్యాహ్నం జరిగిన ప్రత్యేక ప్రారంభోత్సవ కార్యక్రమంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాస్పిటల్ ఛైర్మన్ నందమూరి బాలకృాఎష్ణ హాజరుకాగా విశిష్ట అతిథులుగా ప్రొఫెసర్ బియస్ మూర్తి, డైరెక్టర్, ఐ ఐ టి హైదరాబాదు తో పాటూ జె యస్ ఆర్ ప్రసాద్, ట్రస్టు బోర్డు సభ్యులు, డా. నోరి దత్తాత్రేయులు, ప్రపంచ ప్రఖ్యాత రేడియేషన్ ఆంకాలజిస్టు, ట్రస్టు బోర్డు సభ్యులు పాల్గొన్నారు. సదస్సుకు హాజరైన ఆహూతులకు యాంపికన్ 2024 సదస్సు నిర్వాహక కార్యదర్శి, రేడియేషన్ పిజిసిస్టు విభాగాధిపతి డా. మధుసూదన శ్రేష్టి స్వాగతం పలికారు. తన స్వాగతోపన్యాసం లో సదస్సు ప్రాధాన్యతను వివరిస్తూ క్యాన్సర్ చికిత్సలో రేడియేషన్ పిజిసిస్టు ల కీలక పాత్రను వివరించారు. నానాటికీ పెరుగుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కారణంగా గతంలో కన్నా ప్రస్తుతం రేడియేషన్ పిజిసిస్టుల పాత్ర క్యాన్సర్ చికిత్సలో పెరిగిపోతోందని చెప్పారు. ఇలాంటి పరిస్థితులలో ఈ సంవత్సరం సదస్సు నిర్వహిస్తున్న థీమ్ ఎంతో ప్రాధాన్యత సంతరించుకొందని ప్రతి వ్యక్తి బయాలజీ పై రేడియేషన్ ఎలాంటి ప్రభావం చూపుతుందనే విషయాన్ని తెలుసుకోగలిగితే ఖచ్చితమైన చికిత్స అందించగలుగుతామని చెప్పారు.అనంతరం జెయస్ ఆర్ ప్రసాద్, ట్రస్టు బోర్డు, సభ్యులు మాట్లాడుతూ వైద్యాన్ని అందించే వైద్యుల గురించి అందరికీ తెలుసని కానీ ఆ వైద్యాన్ని అందించే ప్రక్రియలో తెరవెనుక పని చేసే రేడియేషన్ ఫిజిసిస్టు లాంటి వారి ప్రాధాన్యతను ప్రపంచానికి చాటి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. తర్వాత కార్యక్రమంలో డా. దత్తాత్రేయ నోరి మాట్లాడుతూ హైదరాబాదు నగరంలో ఇలాంటి సదస్సు జరుగడం ఎంతో సంతోషకరమని అయితే రేడియేషన్ ధెరపీకి చెందిన పలు పరిశోధనలకు మూలం హైదరాబాదు నగరమనే విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలని వివరించారు. హైదరాబాదు నగరం రేడియేషన్ థెరపీ లో ఎవుడూ ముందంజలో ఉందని అలానే ఈ రోజు ప్రపంచ ప్రఖ్యాత రేడియేషన్ ఆంకాలజిస్టులతో పాటూ రేడియేషన్ పిజిసిస్టులలో యాభై శాతానికి పైగా భారతీయ మూలాలు కలిగిన వారు ఉన్నారనేది మనకు ఎంతో గర్వకారణమని చెప్పారు. ఇక కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న డా. బి యస్ మూర్తి, డైరెక్టర్, ఐఐటి హైదరాబాదు వారు మాట్లాడుతూ ఆరోగ్య రంగంలో టెక్నాలజీని ప్రవేశ పెట్టడానికి, టెక్నాలజీని వినియోగించడానికి వీలుగా పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యులు, ఇంజనీర్లు కలవడంతో పాటూ వారికి తోడుగా ఎంటర్ ప్యూనర్ షిప్పు కూడా జత అయితే భారత్ ప్రపంచంలోనే ఆరోగ్య రంగానికి చెందిన అత్యాధునిక సాంకేతికతో కూడిన పరికరాలను స్వంతంగా తయారు చేసుకోగలుగుతుందని అన్నారు. ఈ విషయంలో దేశాన్ని ఆత్మనిర్భర్ భారత్ గా మార్చడానికి ఐఐటి హైదరాబాదు ఎన్నో ప్రత్యేక కోర్సులను ప్రవేశపెట్టి నిర్వహిస్తోందని వివరించారు.ఇక చివరగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నందమూరి బాలకృాఎష్ణ మాట్లాడుతూ స్వర్గీయ యన్ టి ఆర్ పేదలకు అత్యాధునిక సాంకేతక పరిజ్ఞానంతో కూడిన వైద్యాన్ని అందుబాటైన ధరలలో అందించాలనే లక్ష్యంతో క్యాన్సర్ హాస్పిటల్ ను ప్రారంభించారని నాటి నుండి నేటి వరకూ ఈ దిశగా ఎంతో చిత్తశుద్ధితో కృాఎషి చేశామని చెప్పారు. ఇలాంటి సదస్సులలో ఒకరు సాధించిన విజ్ఞానాన్ని మరొకరితో పంచుకోవడానికి వీలు కలుగుతుందని తద్వారా విజ్ఞాన మార్పిడి జరుగుతుందని అన్నారు. సదస్సు తన లక్ష్యాలను సాదిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు.అంతకు ముందు కార్యక్రమంలో సీఈఓ డా. కె కృాఎష్ణయ్య,యాలను వివరించారు. చివరగా అంపి చాప్టర్పి అధ్యక్షులు కృాఎష్ణారెడ్డి వందన సమర్పణతో ప్రారంభోత్సవ కార్యక్రమం ముగిసింది.చివరగా సదస్సులో ఏర్పాటు చేసిన అత్యాధునిక రేడియేషన్ సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన ఎగ్జిబిషన్ ను నందమూరి బాలకృాఎష్ణ సందర్శించి వాటి గురించి అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో నందమూరి బాలకృాఎష్ణ, జెయస్ ఆర్ ప్రసాద్, ట్రస్టు బోర్డు సభ్యులు, నోరి దత్తాత్రేయులు, ట్రస్టు బోర్డు సభ్యులు, డా. కె కృాఎష్ణయ్య, సీఈఓ ; ప్రొఫెసర్ బి యస్ మూర్తి, డైరెక్టర్, ఐఐటి హైదరాబాదు డా. మనోజ్ సెమ్వాల్, అధ్యక్షులు, అంపి; ప్రొఫెసర్ అనుజ్ కుమార్ త్యాగి, కార్యదర్శి,; పి కృాఎష్ణారెడ్డి, అధ్యక్షులు, చాప్టర్ వారితో పాటూ దేశం నలుమూల నుండే కాక ప్రపంచంలోని పలు దేశాల నుండి వచ్చిన వెయ్యి మందికి పైగా రేడియేషన్ ఫిజిసిస్టులు, రేడియేషన్ ఆంకాలజిస్టులు పాల్గొన్నారు.




రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వుట్టిన రోజు సందర్భంగా తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్, ప్రభాకర్ రెడ్డి చిత్రపురి కాలనీ తరువున వుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ఫిల్మ్ ఫెడరేషన్, చిత్రపురి సొసైటీ అధ్యక్షులు అనిల్ కుమార్ వల్లభనేని తదితరులు. **మేజర్ న్యూస్/ జుబ్లీహిల్స్**

## ప్రభుత్వం చేపట్టిన కుల గణన ఇంటింటి సర్వేకు తెలంగాణ జన సమితి మద్దతు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : తెలంగాణ జన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన ఇంటింటి సర్వే కు మద్దతుగా మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా, మల్కాసజిగిరి నియోజక వర్గం ఆల్వాల్ సర్కిల్ ప్రజలు మన ఇంటిముందుకు వచ్చిన ఎన్యూమరేటర్లకు పూర్తి స్థాయిలో సమాచారన్ని అందించి సహకరించాలని ఆల్వాల్ సర్కిల్ జే. ఏ.సి.., శిభిరం లో టి జే. ఎస్. పార్టీ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏరవుల దయాకర్, ఉపాధ్యక్షులు రెడ్డి పల్లి శ్రీనివాస్, టి. జే. ఎస్. జిల్లా నాయకులు జంగం రవికుమార్, లింగోలా దయాకర్, గౌడ్, ఆష్ట, పరాయోగి రామ్మోహన్ రావు తడుతరులు పత్రికా ప్రకటన ద్వారా తెలిపాసారు

# ఈనెల 27 నుండి 29 వరకు 16వ ఎడిషన్ పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో







హైదరాబాద్, మేజర్ న్యూస్: దక్షిణాసియాలోనే అతిపెద్ద,అత్యంత ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ పౌల్ట్రీ ప్రదర్శన అతి త్వరలోనే ప్రారంభం కానుంది .ఈ 16వ సంచిక పౌల్ట్రీ ఇండియా ఎక్స్పో-2024 ను నవంబర్ 27 నుంచి 29 వరకు నిర్వహించ నున్నట్లు ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్మెంట్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఐపీఈఎంఏ)/ పౌల్ట్రీ ఇండియా వెల్లడించింది. హైదరాబాద్లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ కాంప్లెక్స్లో ఇది జరుగుతుంది. దీనికి అనుబంధంగా నవంబర్ 26న, హోటల్ నోవాటెల్(ఎచ్ఐసీసీ) హైదరాబాద్ లో నాలెడ్జ్ డే టెక్నికల్ సెమినార్ ఉంటుంది. అన్లాకింగ్ పౌల్ట్రీ పొటెన్షియల్అనే అంశంపై నెట్వర్కింగ్, విజ్ఞానా న్ని పంచుకునేందుకు,అంతర్జాతీయ పౌల్ట్రీ పరిశ్రమలో వినూత్న ఆవిష్కరణలను ప్రదర్శించ డానికి ఈ పౌల్ట్రీ పరిశ్రమ ఒక వేదిక కానుంది. 50కి పైగా దేశాల నుంచి సుమారు 400 మంది ప్రదర్శకులు పాల్గొనే అవకాశం ఉంది. కోళ్ళ పరిశ్రమ రైతులు,పభ్రుత్వ అధికారులు, పరిశ్రమల ఇంటిగ్రేటర్లు,ప్రపంచ పౌల్ట్రీ నిపుణులు సహా 40,000మంది సందర్శకులు రావొచ్చని అంచనా, నాలెడ్జ్ డే 2024 నవంబర్ 26, నాలెడ్జ్ డేతో ఎక్స్పో ప్రారంభమవుతుంది.ఇది ప్రపంచ వ్యాప్తం గా ఉన్న ప్రఖ్యాత నిపుణులను ఒకే చోటకు చేర్చే ఒక కీలకమైన సాంకేతిక సదస్సు. ఈ సంవత్సరం ఎక్స్ పోలో 25కి పైగా దేశాల నుండి 1500 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. పౌల్ట్రీ రంగ వృాఎద్ధి కి కీలకమైన అంశాలపై ఏడుకి పైగా సదస్సులో వీళ్ళు పాల్గొంటారు. నాలెడ్జ్ డే సమావేశంలో ఆధునిక పద్ధతుల్లో పౌల్ట్రీ ఉత్పత్తి,ఫీడ్ మిల్లులలో ఆవిష్కరణలు,పోషకాహారం జంతువుల ఆరోగ్యం పై సదస్సులు ఉంటాయి.పరిశ్రమలోని నిపుణులు గొప్ప మేధావుల నుంచి కొత్త విషయాలను నేర్చు కోవడానికి ఈ సదస్సు ఒక అద్భుత అవకాశం కల్పిస్తుంది. దక్షిణాసియాలో అతిపెద్ద పౌల్ట్రీ ప్రదర్శనగా ఈ సంవత్సరం పౌల్ట్రీ ఇండియా ఎక్స్పో..కోళ్ళ పరిశ్రమ నిర్వహణ, ఆరోగ్యం, పోషణ,ఉత్పత్తి సాంకేతికతలలో తమ ఆవిష్కరణ లను ప్రదర్శించడానికి జాతీయ,అంతర్జాతీయ, ప్రదర్శనకారులను ఒక్క చోటకి చేర్చుతోంది. ఈ ప్రదర్శనను 27,500 చదరవు మీటర్ల విస్తీర్ణంలో, హైదరాబాద్లోని హైటెక్స్లో ఆరు ఎగ్జిబిషన్ హాళ్లలో ఏర్పాటు చేయనున్నారు. ఈ సారి 40,000 మంది సందర్శకులు హాజరవుతారని అంచనా. ఐపీఈఎంఏ ప్రెసిడెంట్ ఉదయ్ సింగ్ బయాస్ మాట్లాడుతూ, ఐపీఈఎంఏ/ పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు, భారతదేశంలో పౌల్ట్రీ పరిశ్రమకు పెరుగుతున్న ప్రాముఖ్యాన్ని నొక్కి చెప్పారు. భారతదేశ ఆహార భద్రత, గ్రామీణ ఉపాధి, పోషకాహార సంక్షేమానికి మూలస్తంభమైన పౌల్ట్రీ రంగానికి అండగా నిలవాలని బలోపేతానికి కృాఎషి చేయాలని లక్షలాది పౌల్ట్రీ రైతుల తరవున ప్రభుత్వానికి ఐపీఈఎంఏ విజ్ఞప్తి చేస్తోంది. ఏటా ఆర్థిక వ్యవస్థకి రూ. 1.35 లక్షల కోట్ల సహకారాన్ని, లక్షలాది మందికి అవసరమైన ప్రొటీన్లను అందిస్తున్న పౌల్ట్రీ పరిశ్రమ.. ముడిసరుకు వ్యయాలు పెరగడం, ముఖ్యంగా మొక్కజొన్న, సోయా వంటి దాణా ఉత్పత్తులకు; సోయా మీల్, పౌల్ట్రీ పరికరాలపై జిఎస్టి భారం కారణంగా తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ధరలను స్థిరీకరించడానికి, అందుబాటు ధరలో దాణా లభ్యతకు,ప్రాధాన్యతా రంగ రుణ పరిమితిని విస్తరించడం ద్వారా రుణాలను మరింత సులువుగా పొందేలా వీలు కల్పించేందు కు తక్షణ విధానపరమైన జోక్యాలు అవసరం, ఆర్థిక ఒత్తిడిని తగ్గించడానికి సోయా మీల్, ప్రాసెసింగ్ మెషినరీపై జీఎస్టీ మినహాయింపు, రబీ మొక్కజొన్న సాగు పెంచడం, దాణా వ్యయాలను స్థిరీకరించడానికి ఇథనాల్ ఉత్పత్తి కోసం చేస్తున్న మొక్కజొన్న దిగుమతులను నియంత్రించాలని కోరారు. జంతువుల వ్యాధుల నుంచి కాపాడేందుకు వ్యాక్సిన్ దిగుమతులకు సత్వర అనుమతులు, పిల్లల్లో పోషకాహార లోపం సమస్యను నివారించేందుకు దేశవ్యాప్తంగా పాఠశాలల భోజన కార్యక్రమాలలో గుడ్డును చేర్చడానికి మద్దతును మేము కోరుతున్నామన్నారు. అధిక డిమాండ్ ఉన్న అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతులను ప్రోత్సహించేందుకు..ప్రపంచ వేదికపై పరిశ్రమ పోటీ సామర్థ్యాన్ని పెంచేలా, పౌల్ట్రీ ఉత్పత్తులకు కీలక ఎగుమతిదారుగా భారతదేశం పాత్రను పెంచుతుంది.దేశ ప్రత్యేక అవసరాలు పౌల్ట్రీ రంగం అందిస్తున్న సహకారాన్ని పరిగణనలోకి తీసుకుని నిర్దిష్ట సమతుల్య విధానాన్ని కోరారు .పర్యావరణ హిత పద్ధతులను ప్రోత్సహించడానికి అవకాశాల కోసం ఎదురు చూస్తున్నామన్నారు. 16వ సంచిక పౌల్ట్రీ ఇండియా ఎక్స్పో- 2024కు ప్రపంచ పౌల్ట్రీ సమాజాన్ని ఆహ్వానిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము.కోళ్ళ పెంపకం, ఔషధ, జంతు ఆరోగ్యం సహా వివిధ రంగాలకుపత్రినిధ్యం వహిస్తున్న 50కి పైగా దేశాలకుచెందిన ప్రదర్శన కారులను ఇది పరిచయం చేస్తుంది. పౌల్ట్రీ పరిశ్రమ భవిష్యత్తును రూపొందించడానికి కలిసి పని చేసేందుకు ప్రతి ఒక్కరినీ హైదరాబాద్కు ఆహ్వానిస్తున్నాం,పరిశ్రమ నిపుణుల కోసం కొత్త వ్యాపార అవకాశాలను అన్వేషించడానికి, కోళ్ల పెంపకం,దాణా సాంకేతికతలు, ఆరోగ్య నిర్వహణలో వస్తున్న సరికొత్త మార్పులు, పరిశ్రమ భవితపై చర్చల్లో పాల్గొనడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని కల్పిస్తుంది. సరఫరాపరమైన అంతరాయాలు,పర్యావరణ సమస్యలు, వ్యాధుల నిర్వహణ తదితర రూపంలో కోళ్ళ పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడంపై కూడా ప్రదర్శన దృా ఎష్టి సారిస్తుంది. పౌల్ట్రీ రంగంలో వృాఎద్ధిని పెంపొందించ డానికి స్థిరమైన పద్ధతులు, సాంకేతిక పురోగతి,వ్యాపార వ్యూహాలపై విలువైన సమాచారాన్ని హాజరైన ప్రతీ సందర్శకులు పొందగలుగుతారు.

# సెల్లెకార్ గాడ్జెట్స్ లిమిటెడ్ కరీనా కపూర్ ఖాన్‌ను స్మార్ట్ టీవీల బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రకటించింది




సోమాజిగూడ /మేజర్ న్యూస్ : భారతదేశంలో అత్యంత వేగంగా అభివృాఎద్ధి చెందుతున్న వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్లలో ఒకటైన సెల్లెకార్ గాడ్జెట్స్ లిమిటెడ్, తన స్మార్ట్ టీవీకి బ్రాండ్ అంబాసిడర్గా బాలీవుడ్ సూపర్ స్టార్ కరీనా కపూర్ ఖాన్ను ప్రకటించడం ఆనందంగా ఉంది. ఈ సహకారం సెల్లెకోర్ యొక్క విస్తరణ వ్యూహంలో ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది, కరీనా యొక్క ఐకానిక్ అప్పీల్ మరియు స్టైలిష్ పర్సనాలిటీని ఉపయోగించడం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న వినియోగదారులతో బ్రాండ్ యొక్క అనుబంధాన్ని మరింతగా పెంచుకోవడం ద్వారా వేగంగా అభివృాఎద్ధి చెందుతున్న స్మార్ట్ టీవీ మార్కెట్లో దాని ఉనికిని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.కరీనా కపూర్ ఖాన్, తన సొగసు, తేజస్సు మరియు ట్రెండ్ల సెట్టింగ్ ప్రభావం కోసం జరువుకుంటారు, భారతదేశంలో ఇంటి పేరుగా మారడానికి సెల్లెకార్ యొక్క దృాఎష్టితో సంపూర్ణంగా సరిపోయింది, ఇది అధిక-నాణ్యత, ప్రాప్యత మరియు వినూత్న ఎలక్ట్రానిక్లకు పర్యాయపదంగా ఉంది. సెల్లెకార్ స్మార్ట్ టీవీల ముఖంగా, ఆధునిక భారతీయ గృాఎహాల అభివృాఎద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా అధునాతన వినోద పరిష్కారాలను అందించడంలో బ్రాండ్ యొక్క నిబద్ధతను ప్రదర్శించడంలో ఆమె కీలక పాత్ర పోషిస్తుంది. ఆమె డైనమిక్ ఉనికి మరియు సాపేక్ష ఆకర్షణ ఆమెను సెల్లెకోర్ యొక్క స్మార్ట్ టీవీ లైనప్కు ప్రాతినిధ్యం వహించడానికి ఆదర్శవంతమైన ఎంపికగా చేసింది, అధిక-నాణ్యత గృాఎహ వినోదం కోసం కంపెనీని గో-టు బ్రాండ్గా ఉంచింది.టీవీ వాణిజ్య ప్రకటనలు, ఆఫ్లైన్ బ్రాండింగ్, డిజిటల్ కంటెంట్ మరియు సోషల్ మీడియా ప్రమోషన్లలో కరీనా కపూర్ ఖాన్ను కలిగి ఉన్న సమగ్ర మార్కెటింగ్ ప్రచారం ద్వారా సహకారానికి మద్దతు లభిస్తుంది. భారతీయ వినియోగదారులకు అత్యాధునిక సాంకేతికతను అందించడంలో బ్రాండ్ అంకితభావాన్ని హైలైట్ చేస్తూ, అల్ట్రా-హై-డెఫినిషన్ డిస్ప్లేలు, లీనమయ్యే సౌండ్ క్వాలిటీ, సొగసైన డిజైన్ మరియు స్మార్ట్ కనెక్టివిటీ ఆప్షన్లతో సహా సెల్లెకోర్ స్మార్ట్ టీవీ ఫీచర్లను ఈ ప్రచారం స్పాట్లైట్ చేస్తుంది.కరీనా కపూర్ ఖాన్ అసోసియేషన్తో, సెల్లెకోర్ తన స్మార్ట్ టీవీ శ్రేణిని నాణ్యమైన గృాఎహ వినోదం కోసం అగ్ర ఎంపికగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకుంది, పోటీ వినియోగదారు ఎలక్ట్రానిక్స్ మార్కెట్లో దాని పాదముద్రను మరింత పటిష్టం చేస్తుంది.

# బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యం లో 45 వ జాతీయ సదస్సు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ మరియు అసోసియేషన్ ఆఫ్ మెడికల్ ఫిజిసిస్టు ఆఫ్ ఇండియా వారు సంయుక్తంగా 45 వ జాతీయ సదస్సును హైదరాబాదులో నిర్వహిస్తున్నారు. 8 నవంబర్ నుండి 10 నవంబర్ వరకూ మూడు రోజుల పాటూ నిర్వహించబడే ఈ జాతీయ సదస్సును మానవుని ఆరోగ్యంపై మెడికల్ పిజిక్స్ పై పరిశోధనలు ఎలాంటి ప్రభావం చూపాయనే భూమికతో నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా రేడియేషన్ థెరపీ సందర్భంగా ఇచ్చే రేడియేషన్ ప్రతి మానవునికే ప్రత్యేకమైన జన్యు నిర్మాణంపై ఎలాంటి ప్రభావం చూపనుందనే విషయంపై దేశం నలుమూలలల నుండే కాకుండా పలు దేశాల నుండి వచ్చిన వైద్య నిపుణులు చర్చించనున్నారనీ నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందమూరి బాలకృాఎష్ణ, ఛైర్మన్, హాజరుకాగా విశిష్ట అతిథులుగా ప్రొఫెసర్ బియస్ మూర్తి, డైరెక్టర్, ఐ ఐ టి హైదరాబాదు తో పాటూ జె యస్ ఆర్ ప్రసాద్, ట్రస్టు బోర్డు సభ్యులు, డా. నోరి దత్తాత్రేయులు, ప్రపంచ ప్రఖ్యాత రేడియేషన్ ఆంకాలజిస్టు మరియు ట్రస్టు బోర్డు సభ్యులు పాల్గొన్నారు.ముందుగా హాజరైన ఆహూతుల ద్వారా సాంప్రదాయబద్దమైన జ్యోతి ప్రజ్వలన తో సదస్సును లాంఛనంగా ప్రారంభించారు. ఈ సదస్సు కు నిర్వాహక కార్యదర్శి రేడియేషన్ పిజిసిస్టు విభాగాధిపతి డా. మధుసూదన శ్రేష్టి స్వాగతం పలికారు. తన స్వాగతోపన్యాసం లో సదస్సు ప్రాధాన్యతను వివరిస్తూ క్యాన్సర్ చికిత్సలో రేడియేషన్ పిజిసిస్టు ల కీలక పాత్రను వివరించారు. నానాటికీ పెరుగుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కారణంగా గతంలో కన్నా ప్రస్థుతం రేడియేషన్ పిజిసిస్టుల పాత్ర క్యాన్సర్ చికిత్సలో పెరిగిపోతోందని చెప్పారు. ఇలాంటి పరిస్థితులలో ఈ సంవత్సరం సదస్సు నిర్వహిస్తున్న థీమ్ ఎంతో ప్రాధాన్యత సంతరించుకొందని ప్రతి వ్యక్తి బయాలజీ పై రేడియేషన్ ఎలాంటి ప్రభావం చూపుతుందనే విషయాన్ని తెలుసుకోగలిగితే ఖచ్చితమైన చికిత్స అందించగలుగుతామని చెప్పారు.అనంతరం జెయస్ ఆర్ ప్రసాద్, ట్రస్టు బోర్డు, సభ్యులు మాట్లాడుతూ వైద్యాన్ని అందించే వైద్యుల గురించి అందరికీ తెలుసని కానీ ఆ వైద్యాన్ని అందించే ప్రక్రియలో తెరవెనుక పని చేసే రేడియేషన్ ఫిజిసిస్టు లాంటి వారి ప్రాధాన్యతను ప్రపంచానికి చాటి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. తర్వాత కార్యక్రమంలో డా. దత్తాత్రేయ నోరి మాట్లాడుతూ హైదరాబాదు నగరంలో ఇలాంటి సదస్సు జరుగడం ఎంతో సంతోషకరమని అయితే రేడియేషన్ థెరపీకి చెందిన పలు పరిశోధనలకు మూలం హైదరాబాదు నగరమనే విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలని వివరించారు. హైదరాబాదు నగరం రేడియేషన్ థెరపీ లో ఎవుడూ ముందంజలో ఉందని అలానే ఈ రోజు ప్రపంచ ప్రఖ్యాత రేడియేషన్ ఆంకాలజిస్టులతో పాటూ రేడియేషన్ పిజిసిస్టులలో యాభై శాతానికి పైగా భారతీయ మూలాలు కలిగిన వారు ఉన్నారనేది మనకు ఎంతో గర్వకారణమని చెప్పారు.ఇక కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న డా. బి యస్ మూర్తి, డైరెక్టర్, ఐఐటి హైదరాబాదు మాట్లాడుతూ ఆరోగ్య రంగంలో టెక్నాలజీని ప్రవేశ పెట్టడానికి, టెక్నాలజీని వినియోగించడానికి వీలుగా పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యులు, ఇంజనీర్లు కలవడంతో పాటూ వారికి తోడుగా ఎంటర్ ప్యానర్ షిప్పు కూడా జత అయితే భారత్ ప్రపంచంలోనే ఆరోగ్య రంగానికి చెందిన అత్యాధునిక సాంకేతికతో కూడిన పరికరాలను స్వంతంగా తయారు చేసుకోగలుగుతుందని అన్నారు. ఈ విషయంలో దేశాన్ని ఆత్మనిర్భర్ భారత్ గా మార్చడానికి ఐఐటి హైదరాబాదు ఎన్నో ప్రత్యేక కోర్సులను ప్రవేశపెట్టి నిర్వహిస్తోందని వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నందమూరి బాలకృాఎష్ణ మాట్లాడుతూ స్వర్గీయ యన్ టి ఆర్ పేదలకు అత్యాధునిక సాంకేతక పరిజ్ఞానంతో కూడిన వైద్యాన్ని అందుబాటైన ధరలలో అందించాలనే లక్ష్యంతో ఈ ఆసుపత్రి నీ ప్రారంభించారని నాటి నుండి నేటి వరకూ ఈ దిశగా ఎంతో చిత్తశుద్ధితో కృాఎషి చేశామని చెప్పారు. ఈ ప్రయాణంలో తాము సాధించిన అనుభవాన్ని ఇతరులతో పంచుకొనే పలు కార్యక్రమాలకు హాస్పిటల్ ఎళ్లవేలలా ముందంజలో ఉందని ఈ దిశగా ఈ సదస్సును తో కలసి నిర్వహిస్తున్నామని చెప్పారు. అంతే గాకుండా ఇలాంటి సదస్సులలో ఒకరు సాధించిన విజ్ఞానాన్ని మరొకరితో పంచుకోవడానికి వీలు కలుగుతుందని తద్వారా విజ్ఞాన మార్పిడి జరుగుతుందని అన్నారు. సదస్సు తన లక్ష్యాలను సాదిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు.

# రోబోటిక్ మోకాలి మార్పిడికి కచ్చితమైన ప్రత్యామ్నాయం

## ఏఆర్ టెక్నాలజీ ద్వారా 50కి పైగా సర్జరీలతో ముందంజలో అరెటె హాస్పిటల్స్



హైదరాబాద్, మేజర్ న్యూస్: మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలలో అత్యాధునిక అగ్మెంటెడ్ రియాలిటీ (ఏఆర్) సాంకేతికతను వినియోగిస్తున్నామని, తద్వారా అధునాతన ఆర్థోపెడిక్ కేర్లో అగ్రగామి గా నిలిచినట్లుగా అరెటె హాస్పిటల్స్ ప్రకటించింది. ఈ సాంకేతికతతో 50కి పైగా సర్జరీలను విజయవంతంగా పూర్తి చేసిన అరెటె హాస్పిటల్స్ ఈ ప్రాంతంలో మినిమల్లీ ఇన్వాసివ్ మోకాలి చికిత్సల ప్రమాణాన్ని పునర్నిర్వచిస్తోంది. సంప్రదాయ మోకాలి మార్పిడి పద్ధతులు,రోబోటిక్ సర్జరీ కంటే ఏఆర్ సాంకేతికత అనేక కీలక ప్రయోజనాలను అందిస్తుంది. మోకాలి కీలు రియల్ టైమ్, త్రీడీ విజువలైజేషన్లను అందించడం ద్వారా,ఎంతో కచ్చితమైన ఇంప్లాంట్ ప్లేస్మెంట్లు సాధించడానికి సర్జన్లకు వీలు కల్పిస్తుంది. ఫలితంగా మెరుగైన అమరిక, వేగంగా కోలుకోవడం,రోగులకు మెరుగైన పనితీరు ఫలితాలు ఉంటాయి. ప్రీ-ప్రోగ్రామింగ్పై ఆధారపడి న రోబోటిక్ సిస్టమ్ల మాదిరిగా కాకుండా ఏఆర్ సాంకేతికత శస్త్రచికిత్స సమయంలో ఎక్కువ సౌలభ్యం,అనుకూలతకు వీలు కల్పిస్తుంది. ఈ సామర్థ్యం ఇన్వాసివ్ నెస్ని, శస్త్రచికిత్స అనంతర నొప్పిని తగ్గిస్తుంది. రోగులను త్వరగా కోలుకునేలా చేస్తుంది. ఈ సందర్భంగా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆర్థోపెడిక్స్, ఆర్థ్రోస్కోపీ,స్పోర్ట్స్ ఇంజూరీస్, రోబోటిక్, జాయింట్ రీప్లేస్ మెంట్ సర్జన్ డైరెక్టర్ డాక్టర్ ప్రభాత్ రెడ్డి లక్కిరెడ్డి మాట్లాడుతూ, అరెటె హాస్పిటల్స్లో మోకాలి శస్త్రచికిత్స రోగుల కు అసాధారణమైన సంరక్షణ అందించేందుకు గాను అనుభవజ్ఞులైన ఆర్థోపెడిక్ నిపుణుల బృందాన్ని సరికొత్త అగ్మెంటెడ్ రియాలిటీ సాంకేతిక తతో కలిపి అందిస్తున్నాం అన్నారు. 50,000 మోకాళ్ల శస్త్రచికిత్సలు చేసిన తర్వాత, ఈ అత్యాధునిక సాంకేతికత సంక్లిష్టతలను తగ్గించడమే కాకుండా దీర్ఘకాలిక ఫలితాలను ఎలా మెరుగుపరుస్తుందో మేం ప్రత్యక్షంగా చూశాం. ఈ సాంకేతికతతో,సంక్లిష్టమైన విధానాలు కూడా మరింత అందుబాటులోకి వస్తాయి, కచ్చితమైన విగా మారతాయి. ఇది అనుభవజ్ఞులైన సర్జన్లు, శిక్షణలో ఉన్నవారికి కూడా ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. మెడికల్ డైరెక్టర్, క్రిటికల్ కేర్ మెడిసిన్



విభాగాధిపతి డాక్టర్ ఎన్. పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అరెటె హాస్పిటల్స్లో ఆరోగ్య సంరక్షణ శ్రేష్టతను పునర్నిర్వచించటానికి మేం మెడిసిన్ ను మించి వెళ్తాం. మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలలో అగ్మెంటెడ్ రియాలిటీ సాంకేతికత ను ఏకీకృతం చేయడంలో మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. మా సర్జన్లకు ఈ సాంకేతికతను అందించడం ద్వారా వారు తక్కువ సంక్లిష్ట తలతో శస్త్రచికిత్స చేయగలరని మేం ఆశిస్తున్నాం అన్నారు. కచ్చితత్వం, అంకితభావం మోకాలి అలైన్మెంట్ ట్రీట్మెంట్ లో అరెటె హాస్పిటల్ను అగ్రగామిగా చేసింది. ఇక్కడ మెడిసిన్ ను మించి అని అంటే అసాధారణమైన క్లినికల్ ఫలితాలను మాత్రమే కాకుండా ప్రతి రోగికి జీవన నాణ్యతను పెంచే లోతైన వ్యక్తిగతీకరించిన సంరక్షణ అనుభవాన్ని అందించడం అర్థం అని అన్నారు. హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ తీగల విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ,ఏఆర్ సాంకేతికతను స్వీకరించడం ద్వారా ఆర్థోపెడిక్ సంరక్షణలో మేం ముందంజలో ఉన్నందుకు గర్విస్తున్నాం. ఇది మా రోగులకు సరైన ఇంప్లాంట్ అలైన్మెంట్ మరియు వేగవంతమైన రికవరీ సమయాలను నిర్ధారిస్తూ తిరుగులేని కచ్చితత్వంతో మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలను కోసం వీలు కల్పిస్తుంది. అత్యంత నైపుణ్యం కలిగిన శస్త్రచికిత్స బృందం అత్యంత సంక్లిష్టమైన మోకాలి పరిస్థితుల ను నిర్వహించడానికి పూర్తిగా సన్నద్ధమైంది. ఈ అధునాతన శస్త్రచికిత్స కచ్చితత్వం,సరళత్వాన్ని మరింత మెరుగుపరు స్తుంది. మోకాలి సంబంధిత వ్యాధులకు చికిత్స చేయడంలో మా నైపుణ్యంతో అత్యాధునిక సాంకేతికతను మిళితం చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలను అందించడానికి మేం కట్టుబడి ఉన్నాం అన్నారు. అరెటె హాస్పిటల్స్ ఆర్థోపెడిక్ కేర్లో అగ్రగామిగా కొనసాగుతోంది. తక్కువ ఖర్చుతో కూడుకున్న సాంకేతికంగా అధునాతనమైన ఎంపికను అందిస్తోంది.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చిలుక మధు శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని గడ్డి అన్నారం మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి కలిసి పండ్ల బుట్టను అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఉదయం యాదగిరిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డితో కలిసి చిలుక మదుసూదన్‌రెడ్డి ముఖ్యమంత్రికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ సాంకేతికతతో నడిచే అభ్యాస సౌకర్యాల కోసం 70 కోట్ల సమీకరణ

Standard Capital Markets Limited

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రముఖ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ (ఎన్బిఎఫ్సి) స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ తాజాగా 7000 అన్రేటెడ్, అన్లిస్టెడ్, సెక్యూర్డ్ నాన్-కన్వర్టిబుల్ డిబెంచర్లు (ఎన్సిడిలు) కేటాయింపును పూర్తి చేసి, ప్రైవేట్ ప్లేస్మెంట్ ద్వారా మొత్తం 70 కోట్ల నిధులను సమీకరించినట్లు ప్రకటించింది. ఒక్కో ఎన్సిడికి రూ. 1,00,000 ముఖ విలువతో వీటిని కేటాయించారు. కంపెనీ ఇటీవల మరో కీలక నిర్ణయంగా 50,000 సెక్యూర్డ్, అన్లిస్టెడ్, అన్రేటెడ్, రీడీమబుల్ ఎన్సిడిలను ప్రైవేట్ ప్లేస్మెంట్ విధానంలో విడతలుగా జారీ చేయడానికి తన బోర్డు నుండి ఆమోదం పొందింది. స్టాండర్డ్ క్యాపిటల్ విద్యారంగాన్ని ఆధునీకరించే దిశగా ఆలోచిస్తూ, పాఠశాలలు మరియు విద్యాసంస్థలు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్లు పొందేందుకు జీరో-కాస్ట్ పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఈ పథకం విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు సాంకేతికత ఆధారిత అభ్యాస అనుభవాన్ని అందించడంతో పాటు బోధన విధానంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చే అవకాశం కల్పిస్తోంది. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ల ద్వారా తరగతిగదులను ఆధునీకరించడంతోపాటు, సుద్ద, మార్కర్ వంటి వినియోగ వస్తువుల ఖర్చును తగ్గించడానికి పాఠశాలలకు ఈ పరిజ్ఞానం తోడ్పడుతోంది. ఈ మార్పు, సుద్ద ధూళి వల్ల కలిగే శ్వాసకోశ సమస్యలను కూడా తగ్గిస్తూ, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పిస్తుంది. గ్లోబల్ ఆస్తమా రిపోర్టు ప్రకారం, భారతదేశంలో దాదాపు 6% మంది పిల్లలు ఆస్తమాతో బాధపడుతున్నారు, వీరిలో చాలా మంది పాఠశాలల్లోని సుద్ద దుమ్ము వంటి ఇండోర్ కాలుష్య కారకాల వల్ల సమస్యలు ఎదుర్కొంటున్నారు. భారతదేశంలో డిజిటల్ లెర్నింగ్ విపరీతమైన వృద్ధిని సాధించడంతో పాటు, ఇంటర్నెట్ పెనెట్రేషన్ మరియు డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలు ఈ రంగాన్ని మరింత ముందుకు తీసుకువెళ్తున్నాయి.

# భక్తి శ్రద్ధలతో 'ఛాత్ పూజ' మహోత్సవం









మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : బీహారీలు తమ సంప్రదాయం ప్రకారం 'ఛాత్ పూజ'ను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని బండ చెరువు వద్ద గురువారం సాయంత్రం, శుక్రవారం ఉదయం రెండు రోజుల పాటు ఛాత్ పూజలు నిర్వహించారు. బీహారీలు అధిక సంఖ్యలో హజరై సూర్య భగవానుడికి పండ్లు, ఫలహారాలు నైవేద్యంగా సమర్పించి భక్తి శ్రద్ధలతో పూజించారు. అలాగే సూర్యాస్త మయ సమయంలో సూర్యభగవానుడికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. బీహారీలు తమ కుటుంబ సభ్యులతో కలిసి లాల్వాణి నగర్ లోని బతుకమ్మకుంట వద్దకు చేరుకుని, ఇక్కడ ఉన్న నీటి కొలనులో దిగారు. దాదాపు 400 కుటుంబాలు వారు ఈ కార్యక్రమానికి చేరుకుని ఛత్ పూజ నిర్వహించడంతో ఈ ప్రాంతం ఆధ్యాత్మికత శోభ వెల్లివిరిసింది. సూర్యోదయంలో చేసే ప్రత్యేక పూజ వీరికి అత్యంత ప్రాధాన్యత అని వారంటారు. ఈ కార్యక్రమానికి వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, బీజేపీ నాయకులు హజరైనారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ.. విభిన్న సంస్కృతుల సమ్మేళనం మన భారత దేశమన్నారు. భిన్నమతాలు, విభిన్న ఆచారా ల వ్యవహారాలతో సంగమమైన మన దేశం ఆధ్యాత్మికంగా ఎంతో గొప్పదన్నారు. ప్రతిఒక్కరూ పరమత సహనం పాటించాలని, వారి ఆచారాలను గౌరవించాలని, పరస్పరం ఇలాంటి వేడుకల్లో పాల్గొనడం వల్ల మత సామరస్యత, ఐక్యత వెల్లివిరుస్తుందని అన్నారు. ఛాత్ పూజలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు మల్కాజి గిరి నియోజకవర్గంలో నివాసం ఉంటున్నారని, వారందరి సంస్కృతి, ఆచారాలను, సంప్రదా యాలను గౌరవిస్తూ భిన్నత్వం లో ఏకత్వానికి ప్రతీకగా మనమందరం ఉందామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేవా సంఘ్ బీహర్ సహయోగ్ సమితి,బీహార్ మహిళ అసోసియేషన్ సభ్యులు స్వాగత వేదిక ఏర్పాటు భక్తులకు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా బతుకమ్మ నీటి కుంట వద్ద తగిన ఏర్పాట్లు చేసినందుకు నిర్వాహకులు,కార్పొరేటర్ రాజ్యలక్ష్మికి , హజరైన బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాశ్ కు ,ఇతర నాయకులకు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## అభినందన




ఆర్యవైశ్యకార్పొరేషన్ తొలి చైర్మెన్ కల్వ సుజాతగుప్తను ప్రముఖ రచయిత్రి ,రిటైర్డ్ ఉపాధ్యాయురాలు డా. బండారు సుజాతాశేఖర్, నగర గ్రంథాలయ సంస్థ రిటైర్డ్ ఉద్యోగి బుచ్చయ్యశేఖర్‌గుప్తలు అభినందించారు. అరణ్యభవనంలో సుజాత కార్యాలయం ప్రారంభోత్సవంలో ఆమెను కలిసి సుజాతను సత్కరించారు. ఆర్యవైశ్యసామాజిక వర్గంలో తన ప్రతిభతో ఉన్నత స్థాయికి కల్వ సుజాత ఎదిగారని పేర్కొన్నారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

